ఆంధ్రపత్రిక

Regd No M, 1118 సంపుటం 39 సంచిక 179 FOUNDER DESODHARAKA K NAGESWARA RAO బుధవారం 1-10-1952 వెల 1 అణా పోలీ 0-1-2

శనివారంనుంచి రాయలసీమలో నాల్గురోజులు నెహ్రూ పర్యటన

...రంబూరు రైలు పెట్టెల ఫాక్టరీకి స్విస్ కంపెనీల తోడ్పాటు

కేంద్రప్రభుత్వ కొత్త ఒడంబడిక

విదేశాల్లో రు 12 కోట్లకు రైలు వాగన్లు పెట్టెల కొనుగోలు: శ్రీ చందా ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 29 మద్రాసులో పెరంబూరు దగ్గర నిర్మించే రైలుపెట్టెల కర్మాగార నిర్మాణానికి అయే ఖర్చులో అయిదింట రెండువంతుల డబ్బును పెట్టుబడి పెట్టటానికీ, సాంకేతిక సహాయం చేయటానికీ మూడు స్విజ్జర్లాండ్ కంపెనీలు అంగీకరించినవని రైల్వేల ఫైనాన్స్ కమిషనర్ ఎ కె చందా నేడు విలేఖరులకు తెలియజేశారు ఈ కంపెనీల పేర్లు స్లీరెకాంపెనీ, సౌజాసెకంపెనీ, ఫింజ్లర్ కంపెనీ ఇవి పెట్టుబడిపెట్టే డబ్బు సుమారు 2 కోట్ల రూపాయలు ఉంటుంది

చందా కంపెనీలతో తొలిసంప్రదింపులు ముగించుకుని నిన్నరాత్రే ఇక్కడికివచ్చారు వాటి ప్రతినిధులు ఒక నెలలోపల్లోవచ్చి భాగ్య మయిన ఒప్పందం చేసుకుంటారు కేవలం సాంకేతికసహాయం చేసేనిమిత్తం స్లీరెకాంపెనీతో 1950 లో జరిగిన దినితో రద్దవుతుంది

5 సం॥లలో పూర్తిగా భారతీయమయం

"చేసుకోబోయే ఒప్పందం లో కర్మాగారాన్ని 5 సం॥లలో పూర్తిగా భారతీయమయంగా చేయాలన్న ప్రతిపాదనలు ఉన్నవి ఆ వ్యవధిలో ఫాక్టరీ నిర్వహణయంతా భారతీయులు స్వీకరించి, భారతీయ వస్తువులతో భారతీయ కార్మికులచేత ఉత్పత్తి నడపగలరని ఆశిస్తున్నాము వాళ్ళకి విజాకంపెనీలవాటాను భారత ప్రభుత్వం తీసుకోదలిస్తే, 10 లేక 12 ఏళ్ల తరవాత ఆ విధంగా తీసుకునే అవకాశం ఉంటుంది

"కర్మాగారంఖరీదు మూడు కోట్లు ఉంటుంది తయారయే పెట్టెలు ప్రయోగదశయాల్లో ఒకదాంట్లో ఒకటి దూరిపోవటానికి వీలు లేని పద్ధతిలో, ఎండాకాలంలోకూడా చల్లగాఉండే ఏర్పాట్లతో తయారవుతవి

(2 వ పేజి చూడుడు)

ప్రధానమంత్రి సంచార కార్యక్రమం వివరాలు

నగరంలో 3రోజులుండేసూచన

మద్రాసు, సెప్టెంబరు 30 భారత ప్రధానమంత్రి రాయలసీమ పర్యటనార్థమై అక్టోబరు 4 వ తేదీ మధ్యాహ్నం 12 గంలకు ఢిల్లీనుంచి ప్రత్యేక విమానంలో మద్రాసు వస్తారు సాయంత్రం 5-45 గంలకు అడయారు కళాక్షేత్రాన్ని దర్శించి 7 గంలకు రాజభవన్ చేరుతారు రాత్రి 8 గంలకు విందు అనంతరం బొంబాయి మెయిల్లో 9-5 గంలకు బయలుదేరి ఉదయం 6 గంలకు తాడ్పత్రి చేరుతారు

5 వ తేదీ ఉదయం 7½ గంటలకు కాలు లో తాడ్పత్రి లో బయలుదేరి తాడ్పత్రి, అనంతపురం, పెనుకొండ తాలూకాలు పర్యటిస్తారు సైనిక్పల్లి, వల్లపల్లి, ధర్మవరం, వాకపముద్రముల మీదుగా గంజ కేంద్రాలు, కదిరి కేంద్రాలు, కొత్తిగా త్రివ్విన బావులు చూస్తారు మధ్యాహ్నం 12 గంటలకు పెనుకొండ చేరి, భోజనం, విశ్రాంతి అక్కడ తీసుకుంటారు

6 గంటలకు పైనారు ప్రాంతానికి బయలుదేరి 4 గంటలకు సాయంకాలం చేరుతారు పాపు గంట అక్కడ ఉండి పరశురామపురం చేరి 'టీ' తీసుకుంటారు చెన్నకేశవ 5-45 గంటలకు చేరతారు అరగంట అక్కడుండి హిందూపూర్ చెల్లి పాపుగంట ఉంటారు రాత్రికి పేరాగ్రామం చేరి రాత్రి అక్కడ ఉంటారు

6 వ తేదీ ఉదయం నీరానుంచి 7 గంటలకు బయలుదేరి 8-45 గంటలకు మడకశిర చేరుతారు అరగంట అక్కడ ఉండి గోరిపిల్లూర్ చేరి పాపుగంట అక్కడ ఉంటారు తర్వాత బుంబంపల్లి గుండా మధ్యాహ్నం 12 గంటలకు బాగేపల్లి చేరుతారు మధ్యాహ్నం భోజనంచేసి విశ్రాంతి తీసుకొని 2 గంటలకు బయలుదేరి పెనుకొండ మధ్యాహ్నం 3 గంటలకు చేరుతారు 8½ గంటలనుంచి 5 గంటలవరకు పెనుగొండ కదిరి తాలూకాల్లో పర్యటిస్తారు

కదిరిలో 'టీ' తీసుకొని 5 గం॥లకు బయలుదేరి అనంతపురం 7 గంటలకు చేరుతారు 7-30 గంటలకు బహిరంగ సభలో ప్రసంగిస్తారు 8-30 గంటలకు కారులో బయలుదేరి తాడ్పత్రిలో స్పెషల్ పెలూక్ చేరకుంటూగ ప్యాసెంజరు అందుకొని 5 గంటలకు కడపలో దిగుతారు

7 వ తేదీ ఉదయం 7-30 గం లకు కడపలో బహిరంగసభలో మాట్లాడతారు రాయచోటికి కారులో బయలుదేరి దారిలో ఇరుప్రాంతాలను చూస్తారు

రాయచోటిలో ట్రావెలర్సు బంగాళాలో స్థానిక కాంగ్రెసు సేవకులను కలుసుకుంటారు మదనపల్లికి 11-30 గంలకు సుర్రం కొండమీగుగా కారులో రాయచోటి, వాయిల్పాడు, మదనపల్లి తాలూకాలను చూస్తారు

(2-వ పేజీ చూడుడు)

అధికారంలోకి వచ్చి 6 మాసాలైనా కాలేదు

విమర్శలకు హైద్రాబాద్ ముఖ్యమంత్రి సమాధానం

హైదరాబాదు, సెప్టెంబరు 29 "ఆరు అరుమాసాల క్రిందట ప్రారంభమైన మా ప్రభుత్వాన్ని పట్టుకొని, అది చేయలేదు ఇది చేయలేదు అని నేరాలు మోపటం ధర్మంకాదు" అంటూ ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణరావుగారు నేడు రాత్రి ముదిరాజ భవన్ దిపరా సమ్మేళనంలోమాట్లాడుతూ చెప్పారు సంస్థాన సమస్యల పరిష్కారానికి మా సాధ్యమైనంతమేరకు కృషి చేస్తూనే వున్నామని ఉద్ఘాటించారు సంస్థాన రాజకీయాల పరిణామ చరిత్రనంతా సంగ్రహంగా తెలియజెప్పారు

తెలంగాణాలో సంఘ ద్రోహులు తమ పాలిటి వేటకేంద్రాలుగా చేసుకొన్న కొన్ని ప్రాంతాలయందు శాంతిభద్రతలను నెలకొల్పడానికై ప్రభుత్వం బోలెడంత డబ్బుఖర్చు పెట్టవలసివచ్చిన సంగతి ప్రజలు గ్రహించారని మీకు అవి యిప్పిస్తాము ఇవి యిప్పిస్తాము అని లేనిపోని ఆశలు పెట్టి కమ్యూనిస్టులు ప్రజలను తప్పుదారి పట్టించారు ఇటువంటి పరిస్థితిలో ఏ పని అయినా ఉన్నవారికాన ఒక్కసారిగా సాధించవలసినదే ఎవరికీ సాధ్యకానిసంగతి గారడీ విద్యగా దేశంలో వాలవాకలూ తేలవాకలూ తుణాల్లో పారదేయడం "అలవికానపని" అని రామకృష్ణరావుగారు అన్నారు "పట్టి మాటలతో వచ్చా కొలయాపన చేయకుండ ఉత్పత్తి కార్యాలలో వాళ్ళు వంచి పాటుపడి కర్యతీర్చుకోవాలన్ని పద్ధతిలోనూ పని చేయవలసు" మని ప్రజలకు ఉద్బోధచేశారు విమర్శ చేయవలసినంటే చేయవలసిన పట్టి పుణ్యానికి ప్రభుత్వాన్ని విమర్శిస్తూ కూచోవద్దని హెచ్చరించారు

తర్వాత స్థానికపాలనమంత్రిఅన్నారావుగారూ, ఆబ్కారీమంత్రి రంగారెడ్డిగారూ, గరవరాల మంత్రి డాక్టరు చెన్నారెడ్డిగారు కూడా మాట్లాడారు (స్వ వి)

కృష్ణా డెల్టాకు తిరిగి నీటిసరఫరా ప్రారంభం

ఆనకట్ట తాత్కాలిక మరమ్మతు సమాప్తి

విజయవాడ, సెప్టెంబర్ 29 కృష్ణా ఆనకట్టకు మరమ్మతులు పూర్తిచేయబడి, నదిలో నీరు ఆపుచేసి కాలువలకు నీరు సప్లయి చేయడానికి యీరోజునుండి వీలవుతున్నది

శీతాపగరంవైపు పడ్డ గండిని పనులతోను, యినుక, సిమెంటు బస్తాలు, రాళ్లతోనింపి, ఆభాగంలో ఆనకట్టను ఎగువగా 'రింగ్ బండ్'ను వేశారు నదిలో నీటిని కాలవలకిచ్చే మట్టంవరకు నిల్వ చేయడానికిగాను యీరింగ్ బండ్ను ఎత్తుచేస్తున్నారు

యిక పోతే విజయవాడవైపున 'స్టీమ్ స్లూయిస్' నిర్మాణం పూర్తి అయినట్లే తలుపులు నిలబెట్టటానికి వీలవుతున్నది యీవైపున 'పెట్లు (55 తలుపులు) నిలబెట్టబడినవి

యీ ప్రాంతంలో ఆనకట్ట దిగువన షుమారు 15 అడుగులు లోతుగా ఒకగుంట్టం పడ్డది దీనిని రాయితో పూడుస్తున్నారు

కొన్ని తలుపులు నిలబెట్టబడిన కారణంగా నదిలో నీటిమట్టం కొద్దిగా పెరిగింది దాని ననుసరించి కాలువలలో గూడ నీటిమట్టం పెరిగింది అన్ని తలుపులూ పడిపోయి, నదిలో నీరు ఆపుటకు వీలులేనప్పుడు నదిలోను, కాలువలలోను ఉన్న నీటిమట్టాలు, యీరోజు మట్టాలు యీ దిగువున చూపఎడ్డవి

	29 9 52 న	15 9-52 న
కృష్ణానదిలో	25 అడుగుల	30
హెడ్ స్లూయిస్		
గుబుదగర	87	72
ఏలూరుకాలువ	72	68
కైవస్ కాలువ	70	55
బందర కాలువ	77	67
బకింగుహాం॥	89	88

ఆనకట్టకు తాత్కాలిక మరమ్మతులు పూర్తి అయినట్లు భావించవచ్చు యీరోజునుండి డెల్టాకు నీరు సప్లయి చేయబడుతున్నది

కొరియాలో కమ్యూనిస్టులపై దండయాత్ర

టోకియో, సెప్టెంబరు 29 కమ్యూనిస్టు సైనికులు గతరాత్రి మధ్య రంగంలో తీవ్రమైన దాడి ప్రారంభించి, మిలిటరీదృష్ట్యా అక్కడ కీలక స్థానంలోవున్న ఒక పర్వతాన్ని స్వాధీనపరచుకున్నారు ఈపర్వతాన్ని ఆక్రమించుకొనివున్న దక్షిణ కొరియా సైనికులు శత్రుసైన్యాల ధాటికి ఓర్వలేక ఈ ఉదయాన్నే అక్కడ్నించి తిరోహితం అయాయి మధ్యరంగంలో 2 వేలమంది కమ్యూనిస్టులు 10 మైళ్లు పొడువుకు ఒక్కుమ్మడిగా నిన్నరాత్రి దండయాత్ర ప్రారంభించారు ఈపర్వతంమీద జరిగినదాడి ఇందులో ఒకభాగం కమ్యూనిస్టులు ఈఆరువెల్లో ఇంతటి భీకరమైన దాడి జరపటం ఇదే ప్రథమం

నిన్న ఉదయాన బిగ్ దోరీ పర్వతం వద్ద జరిగినదాడిలో 45 శత్రుసైనికులు నిహతులైనట్లు, 185 మంది గాయపడ్డట్టూ అధికారిక కార్యాలయ ప్రతినిధి ఒకరు ప్రకటించాడు గత రాత్రి ఉత్తరకొరియాలో జరిపిన విమానదాడులవల్ల 66 కమ్యూనిస్టు మిలిటరీస్థానాలు ధ్వంసమైనట్లు గూడా ప్రకటించబడింది

మహారాష్ట్రం అంతటా కరువే

పూనా, సెప్టెంబరు 29 ఒక్క కొలాబా జిల్లాలో తప్ప, బొంబాయి రాష్ట్రం మహారాష్ట్ర ప్రాంతం తాలూకాలన్ని జిల్లాల్లోను ఆహార పరిస్థితి కిటకిటగా వున్నట్లు మహారాష్ట్ర కాంగ్రెసు సంఘంవారు ప్రకటించారు

బొంబాయి రాష్ట్రంలో 12 మహారాష్ట్రం జిల్లాలు వున్నాయి ఇందులోబాగా వున్న కొలాబాను వదిలి పెడితే తక్కిన 11 జిల్లాల్లోను, ఒక్క షోలాపూరు జిల్లాలో మాత్రమే క్షామస్థితి ఏర్పడివున్నట్లు ప్రకటించారు ఏ ప్రాంతాల్లో అయితే, పరిస్థితులు బాగుండాలేదా, అచ్చట కరీఫ్ పంటలు మాడిపోయినట్లున్నా, రాబీపంటల ఆశ లేనట్లున్నా, వర్షాలు లేకపోయిందువల్ల పరిస్థితి రోజురోజుకు అధ్వాన్నం అవుతున్నట్లున్నా వార్తలు వస్తున్నాయి

గతివారంలో మహారాష్ట్ర కాంగ్రెసు కార్యవర్గం ఇచ్చట సమావేశమై ఈ క్షామస్థితిని గూర్చి విచారణ జరిపి వెంటనేసింగా బొంబాయి ప్రభుత్వం వారిని కోరివున్నారు పత్యేక సహాయకార్యకలాపాలను గూడా జరిపించాలని హెచ్చరించి వున్నారు.

"ప్రజాసోషలిస్టుపార్టీల కలయిక ఏ ఎండకాగొడుగుపట్టడంకాదు"

కొత్తపార్టీ అధ్యక్షుడు కృపలానీ సమర్థన

బొంబాయి, సెప్టెంబరు 29 "కే ఎమ్ పీ పి-సోషలిస్టుపార్టీల సమ్మేళనము సర్వజనామోదం పొందింది పృథక్తత్వము బలిసివున్న మన దేశంలో ఒక్కపార్టీ తగ్గి నందుకైనా ప్రజలు సంతోషిస్తున్నారు" అని ప్రజా సోషలిస్టుపార్టీ అధ్యక్షుడు ఆచార్యకృపలాని నీగారు ప్రకటించారు

నేను యిక్కడ బహిరంగ సభలో ఉపన్యసిస్తూ కృపలానీ యిలా అన్నారు "ఏయెండకు ఆగొడుగు పట్టేవారమని మాపై ఆరోపణ చేస్తున్నారు రాజకీయ అజ్ఞానంవల్ల అవివేకంవల్ల మాపై యిట్టి ఆరోపణ చేస్తున్నారు అధికారం హస్తగతం చేసుకోవాలనే ఉద్దేశ్యంతో కాంగ్రెస్లో వున్నట్లయితే ఏదిబట్టి తీ అది, ఆఖరుకు ఒక గవర్నరు పదవి అయిన మాపు లభించేది యిట్టి ఆరోపణ చేసేవారికి వారి ముఖాలే అద్దంలో కనిపిస్తున్నాయి ప్రజాస్వామ్యంలోను, అధికార నిశ్శేంద్రీకరణలోను, పరిశ్రమలను జాతీయం చేయడంలోను, విదేశాంగ విధానం విషయంలోను ఉభయపక్షాలు ఏకాభిప్రాయులైవున్నప్పుడు ఏ ఎండకాగొడుగు పట్టే పద్ధతి యున్నది ఉభయులు కలిసి పనిచేయాలని స్థితి యేర్పడివచ్చును సిద్ధాంతాల భిన్నత్వంవల్లమాత్రం అది జరగదు అనేది మత్యం చేసే పనులవల్ల ఏర్పడుతున్నది ఏ ఎండకాగొడుగు పట్టే పరిస్థితి అప్పుడు ప్రారంభమవుతుంది నేను సోషలిస్టయిన గాంధి అనుచరుడను గాంధి సోషలిజమ్ మార్క్స్ సోషలిజమ్ కాదు దేశీయమైనది విదేశీయ భావములకు మేము దేశీయ స్వరూపం యిచ్చాము ప్రజా స్వామ్యంలోను, ఆర్థిక సలహాను పరిశ్రమలని కేంద్రీకరణలోను, గ్రామాలకు అధికారం సంక్రమింపజేయడంలోను వాటి సమన్వయం వున్నది ఇవి మార్క్స్ సిద్ధాంతాలంటారా? వారితో నాకు తగాదా లేదు గాంధిని మార్క్స్ను అంగీకరిస్తానని శేష అంగారు గవర్నరు విషయమై జరిగిన సంభాషణలో ప్రధాన సూత్రాలపై సంపూర్ణమైన ఏకీభావం కుదిరింది మదరాసులోని యు డి ఎఫ్ విషయమై మాత్రము కొంత భేదాభిప్రాయము ఎల్లడి అయింది" అని ఆచార్యకృపలాని కాంగ్రెసును విమర్శించారు

అశోక్ మెహతా

ప్రారంభోపన్యాసంలోను, విశ్వాసంతోను ప్రారంభమవుతుందని ప్రజలకు మార్గదర్శక నాయకత్వం చేకూర్చ ప్రయత్నిస్తుందని క్రొత్త పార్టీ కార్యదర్శి అశోక్ మెహతా అన్నారు దేశంలో సైద్ధాంతికంగా విసరివున్నదని, క్రొత్త పార్టీ దేశమునందలి రాజకీయ, సాంఘిక ఆర్థిక జీవితమును బలపరచ ప్రయత్నిస్తుందని మెహతా అన్నారు

బందరు, సెప్టెంబరు 28 నిన్న సానిక ప్రభుత్వాసుపత్రి వద్ద 4 ఏండ్ల బాలిక బస్సుక్రింద పడి మరణించింది ఆపిల్లవారు పేరు ఉన్నీసా బస్సు డ్రైవరు అరుణాచలం దేశరాజు రామయ్యను పోలీసులు అరెస్టుచేశారు.

ఒక్క పూలమాలకు 5 వేల రూపాలు

నీకిందరాబాదు సెప్టెంబరు 30 మొన్నమొన్న ఈ ప్రాంతానికి వచ్చి వస్తుడు ఎదాని నెహ్రూ మెడ నలంకరించిన పూలమాలలో ఒకదానికి స్టేట్సు కాన్సిలు అధ్యక్షుడు శ్రీ పూరణమల్ లంహోటీ ఎదాని నెహ్రూకు వసరావాన కార్యకలాపాలకై రూ 21 111 ల నిధిని సమర్పించారు

పస్త్రోత్పత్తిపై కంట్రోలు సడలింపుకుప్రభుత్వాలేచన

పంపకవిధానంలో మార్పుండదు

బొంబాయి, సెప్టెంబర్ 29 టెక్స్టైల్స్ కంట్రోల్ కమిటి నేడిక్కడ జరిపిన చర్చల ఫలితంగా, వస్త్రోత్పత్తి కంట్రోలు నియమాలను క్రమక్రమంగా సడలించాలని భారత ప్రభుత్వం ఉద్దేశిస్తున్నట్లు నేడిక్కడ విశ్వసనీయంగా తెలియవచ్చింది

టెక్స్టైల్ కంట్రోలు కమిటీ సమావేశంలో కేంద్ర వాణిజ్యమంత్రి కృష్ణమాచారి పాల్గొన్నారు బొంబాయి ముఖ్యమంత్రి మొరారి దేశాయ్ అధ్యక్షతవహించారు భారతీయ వస్త్రాలు విదేశాలలోనూ, స్వదేశంలోనూ ఎంతవాడబడుతున్నది అన్న దృష్టితో వివిధ సమస్యలు చర్చింపబడ్డాయి ఉత్పత్తినియమాలను సడలించాలని పారిశ్రామిక ప్రతినిధులు కోరగా సంబంధిత కంట్రోలు ఇప్పటి మోస్తరు ఉండాలని ప్రభుత్వప్రతినిధులు వాదించారు

చేనేత పరిశ్రమపట్ల వైఖరి

సమావేశంలో, చీరాల గోవరుల చేతను అప్పుగా చేసేతి పరిశ్రమకే ప్రత్యేకించాలని ముద్రాసు ముఖ్యమంత్రి చేసిన సూచనమీద సమావేశం చర్చించింది మిల్ యజమానుల సంఘం ఈప్రతిపాదనను ప్రతిఘటించినట్లు తెలుస్తున్నది చేనేత కార్మికులపట్ల మిల్లు యజమానులు సానుభూతి చూపాలని కృష్ణమాచారిగారు విజ్ఞప్తి చేశారు

మొత్తం నూలు కంట్రోలును తొలగించే అవకాశం ఉన్నదా అని విలేకరులు కృష్ణమాచారిగారిని అడిగా ఆవిషయమై ఏ నిర్ణయం జరిగినా అన్ని పరిణామాలనూ జాగ్రత్తగా గమనించిన మీదటే జరుగుతుంది కాని పట్టి హఠాత్తుగా జరగదని అన్నారు.

కృష్ణ ఆనకట్ట శాశ్వత పునర్నిర్మాణానికి పూనిక వహించాలి

మద్రాస్ప్రభుత్వానికిపశ్చిమకృష్ణాకాంగ్రెస్సూచన

విజయవాడ, సెప్టెంబరు 28 కృష్ణ ఆనకట్ట శాశ్వతమైన నిర్మాణానికి, ఇప్పటి నుంచి ప్రభుత్వం పూనిక చూపాలి ఈ సందర్భంలో ఆనకట్ట నిర్మించిన సర్ హెన్రీకాటన్ సూచనలను దృష్టిలో పెట్టుకోవాలి అని పశ్చిమ కృష్ణాజిల్లా కాంగ్రెస్ అడ్హాక్ కమిటీవారు తీర్మానించారు

ఈ కమిటీ సమావేశం పేట బాపయ్యగారి అధ్యక్షతన 24-వ జరిగింది తాలూకా సంఘాల అధ్యక్షులు ప్రస్తోత్సవాలపై వోజ్గవారు తొలుత అడిగి బాపయ్య, వేపాకృష్ణమూర్తి ప్రభృతి ఇంజనీర్ల కె జి సుబ్బరావాలల మృతులకు సంతాప తీర్మానాలు చేశారు తర్వాత తిరువూరు, నందిగామ, విజయవాడ, గన్నవరం, నూజివీడు తాలూకాలలోని మెరక ప్రాంతాలలో కాలువల సరిస్థితులవల్ల సామాన్యజనం బాధనుంది పస్తులుంటున్నారనీ, వారి సహాయార్థం ప్రభుత్వం సత్వరమే ఈ దిగువపనులు చేయాలనీ సూచించాగా బుంమీరు ప్రాజెక్టులనూ, మెట్ట ప్రాంతాలలోని మైనర్ ఇరిగేషన్ పనులూ వెంటనే ప్రారంభించాలి జిల్లాబోర్డులు ఎనిమేట్లు వేసి ధనబాధవల్ల నిలిపివేసిన రోడ్డు పనులు ప్రారంభించేందుకు అదనపు గ్రాంటు లివ్వాలి 1000 కి మించిన జనాభాగల అన్ని గ్రామాలలో చౌకడిపోలు ఏర్పాటు చేయాలి 4 శాతపు లివియ్యాలని తోడు 8 శాతపు లివ్వాలి పంచాయితీలు సహకార సంఘాలద్వారా కుటీర పరిశ్రమలు స్థాపించాలి చేనేత పరిశ్రమకు రక్షణకలిగించేందుకు 60 సెంచరులోపు చీరలు, ధోవతులు చేనేతకు కేటాయించాలని విదేశాలలో చేనేత ఎటకు మార్కెట్ సౌకర్యాలు కలిగించాలనీ, ప్రభుత్వ ఉపయోగానికి చేనేత బట్టలకు జరుపుతూ వుండాలని నందికొండ, సిద్దేశ్వరం, పులిచింతల ప్రాజెక్టుల నిర్మాణానికి వెంటనే పూనుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు భారత ప్రభుత్వ వ్యవసాయ శాఖ తయారు చేసిన నూర్పిడియంత్రం, మధ్యప్రదేశ్ ప్రభుత్వం తయారు చేసిన వరుకనగ కోత, తీతయంత్రముల సమాచారాలను తెప్పించి, రైతులకు అందుబాటులో వుంచునట్లుగా వాటిని తయారు చేయించాలని మద్రాసు ప్రభుత్వాన్ని కోరారు

తుంగభద్రా ప్రాజెక్టు నిర్మాణ కలాపం: ప్రధానమంత్రి సంతృప్తి

సికిందరాబాదు, సెప్టెంబరు 29 తుంగభద్ర రక్షకు 'జలాశయ సాగర్' అని పేరు పెట్టకోవలిచామని, అందుకు ఎన్నుతింపదలసిందని మునీరాబాదు ప్రజలు నేడు ప్రధాని నెహ్రూను విన్నవించుకోగా ఆయన దానికి విరాకరించారు లేనిపోని సంప్రదాయాలు తెచ్చిపెట్టవద్దనీ, ఎవరి పైనా వారి పేరులకుగాను ఇలా గౌరవించవలచుకొంటే వారి తదనంతరం ఆ పనిచేయడం భావ్యమనీ నెహ్రూగారు చెప్పారు

ప్రధాని నెహ్రూను సన్మానించుటకై నేటి ఉదయం అక్కడ పెద్ద సభ జరిగింది దాదాపు 35 వేలమంది ఆ సభకు వచ్చారు

తుంగభద్ర ప్రాజెక్టు గురించి మాట్లాడుతూ, వున్న కొద్ది వ్యవధిలోనే చూడవలసిందంతా చూచామనీ, ఇక్కడ జరిగిన పనికీ, జరుగుతున్న పనికీ తాడెంతో సంతోషించామనీ, వ్యవసాయానికి పరుణదేవుని మీదనే యెక్కువగా ఆధారపడవలసిన మన దేశంలో ఇట్టి ప్రాజెక్టులు చాలా అవసరమనీ, ఇట్టి పనికి ప్రారంభించి పడిపోయినట్లు డబ్బులేదనీ, అయినా నీలు వంబడిని క్రమేణా ఇట్టి పనికొన్ని కొనసాగించడం మన్న గట్టి నమ్మకం తమకు గలదనీ నెహ్రూగారు చెప్పారు

ప్రధాని నెహ్రూ నేటిదినం హంపీకి వెళ్ళి, శ్రీ కృష్ణదేవరాయలవారి విజయనగర సామ్రాజ్య వైభవాన్ని చాటుటకు నామమాత్రంగా నిలిచియున్న అవశేషాలను చూచి వచ్చారు. హంపీ పేటలుగూడా వెళ్లారు అక్కడ పెద్ద బారసభ్యవంతంగా జరిగింది

మునీరాబాదు నుంచి ప్రధాని నెహ్రూ మధ్యాహ్నం 12-30 గంటలకు వీగం పేట విమానాశ్రయానికి చేరుకొన్నారు అక్కడినుంచి పరాసరిగా 'లేక్ వ్యూ'కు వెళ్ళి, భోజనంచేసుకొని 1-30 గంటలకు ప్రత్యేకడకోటా విమానంలో ఢిల్లీకి వెళ్ళిపోయారు

ఒక్కపూర్, సెప్టెంబరు 29 పూజా ఉత్సవాలను చూడడానికని, ఇంటికి వచ్చిన ఎక్కడ కూర్చున్న జనం బరువుకు అది విరిగిపోవడంతో 8 స్త్రీలకు గాయాలు తగిలాయి

బొంబయి తీర్మానాల దృష్ట్యా యు. డి. యఫ్. పరిస్థితి విమర్శ

ప్రకాశం పంతులుగారి సూచన

మద్రాసు, సెప్టెంబరు 30 "బొంబైలో ప్రజా సోషలిస్టు కార్యవర్గంవారుచేసిన తీర్మానాల కనుగుణ్యంగా మద్రాసులో యునైటెడ్ డెమాక్రాటిక్ ఫ్రంటు పరిస్థితి పునర్విమర్శ చేస్తాము" అని ప్రజా సోషలిస్టుపార్టీ నాయకులు ఒంగుటూరు ప్రకాశంపంతులుగారు నేడు ఆంధ్రపత్రిక ప్రతినిధికి

విమానంలో వచ్చారు ... అసెంబ్లీ ... కలయిక ... గారు వచ్చారు

మద్రాసు పై ఆంధ్రులు తమ హక్కును వదలలేరు అని తాము బొంబై ఆంధ్రవిద్యార్థుల సభలో చెప్పినట్లు ప్రకటింపబడిన దాన్ని గూర్చి విపులీకరిస్తారా అని అడిగగా పంతులుగారు బొంబైసభలో నేను తెనుగులో తోచింది మాట్లాడాను పత్రికల్లో ఎమివచ్చిందో నాకు తెలియదు" అన్నారు స్వామి సీతారాం అక్టోబరు రెండవతేదీ తర్వాత ఢిల్లీ యాత్ర సంకల్పించారు గదా అని అడిగగా "వారి కార్యక్రమం వారిది" అన్నారు

501 సబ్ సబ్ ... ముక్కలాగానే ఎదురవుతుంది నిన్న కన్న ఎమ్మెవ పద్ధతులు ... కాలం మన్నుకు పట్టివ ... గుర్తించు ఉపకరిస్తుంది

నాణ్యమైన సోపు అగు ... ప్రత్యేకగుణం కొమ్ము మగు 501 పెట్టారు అనగా ... పరిపక్వ ... శపథంగా ... ప్రణాళిక ప్రతిపదికగా క్రొత్తవాటివలె ... ధ దేశంలోని అన్ని

501 వాషింగ్ పౌడర్కాణానికి ఒప్పు ... ఎమ్ గారు అని ... యిందువిద్ద ... ఆనకట్ట ... కిద్వాయి ... ది లాజ్ అయిన ఎల్స్ కంపెనీ, తెలి

గంటల పంచాంగం

పరీదన సం॥ ఆశ్వయుజ శు॥ త్రయోదశి 1952 సం॥ అక్టోబరు 1 బుధవారం బు॥ త్రయోదశి రా 11-57 శత రా 9-48 వర్జ్యం ఉ 6-39 ల 8-5 కు. రా వర్జ్యం రా 3-35 ల 5-1 కు.

శు॥ చతుర్దశి అక్టోబరు 2 గురువారం గు॥ చతుర్దశి రా 8-48 పూర్వా రా 7-26 వర్జ్యం రె 4-8 ల 5-35 కు.

ఆంధ్రపత్రిక

ఒకరోజేయని యొకదినమైన పరదేశి యుద్రియమగు తన మనంబున కగు బాధలుండ పనిచేయుటకునికి పరాయణము పరమధర్మపరమం కెంచెన్-(మహాభారతము)

పరీదన సం॥ ఆశ్వయుజ శు॥ త్రయోదశి

బుధవారం

వస్త్రపరిశ్రమ

చేనేత పరిశ్రమకు, ఏదో ఒక రూపంలో, ఏదో ఒక విధమైన రక్షణను కల్పించడం అవసరమని కేంద్ర ప్రభుత్వము, మిల్లు యజమానులు సహా అందరూ అంగీకరించారు. ఆ రక్షణ ఏ విధంగా ఉండాలి? ఏ రూపంలో వుండాలి? అనే విషయంలోనే ఏకాభిప్రాయం లేదు. చీరెలనూ, ధోవతులను పూర్తిగా చేనేతవారికి వదిలివేస్తే పరిశ్రమకు కొంతకుకొంత రక్షణ కలుగుతుందని మద్రాసు ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. కేంద్ర పరిశ్రమల మంత్రి ఈ అభిప్రాయంతో ఏకీభవించలేదు. బొంబాయి, అహమ్మదాబాదు మిల్లు యజమానులున్నూ మద్రాసుముఖ్యమంత్రి సూచన ఆచరణయోగ్యం కాదనీ, చేనేతవారు ధనికవర్గాల అవసరాలను తీర్చగల పరుకును తయారుచేయడం మంచిదనీ ఎదురు సూచనలు చేశారు. సామాన్యంగా మిల్లులలో తయారు కానట్టి బట్టలను తయారు చేయడానికి, ఇతర దేశాల్లో గిరాకీ వున్న బట్టను తయారు చేయడానికి మాత్రమే వీరు పూనుకోవాలని బొంబాయి మిల్లుయజమానుల సంఘంవారు సలహా యిచ్చారు

మద్రాసు ముఖ్య మంత్రి ప్రతిపాదనలు ఆచరణ సాధ్యం గాకపోతే, ఈ బొంబాయి మిల్లు యజమానుల ప్రతిపాదనలు ఆచరణ యోగ్యం కావనిచెప్పాలి మద్రాసు ముఖ్యమంత్రి సూచనలు అమలు జరిగినందువల్ల వస్త్రమిల్లులు నష్టపడితే, బొంబాయి మిల్లు యజమానుల సూచనలు అమలుజరిగితే చేనేత పరిశ్రమే పూర్తిగా దెబ్బతిని పోతుంది. నామరూపాలు లేకుండా పోతుంది. కేవలం ధనవంతుల విలాసాపేక్షలకుతగ్గ బట్టనే చేనేత పారిశ్రామికులు తయారుచేయడం వస్తే ఎన్నిలక్షల చేనేత పనివారు నిర్వ్యాపారులౌతారో మిల్లు యజమానులు ఊహించినట్లు లేదు.

ఇట్టివారికి కేంద్రపరిశ్రమల మంత్రి శ్రీ కృష్ణమాచారిగారు కొంత సానుభూతి చూపవలసిందని విజ్ఞాపన చేశారు ఈ విజ్ఞాపనవల్ల ప్రయోజనం ఏమీవుండదని కృష్ణమాచారిగార్కి తెలియకపోలేదు వారు అంతకంటే చేయకల్గింది ఏమీ లేదు. ప్రపంచంలో వస్త్రవాడకం పెరిగినా, ప్రపంచ వస్త్రవ్యాపారం విపరీతంగా తగ్గిపోయింది. వస్త్రోత్పత్తిమాత్రం తగ్గలేదు యుద్ధాత్పూర్వంకంటే ఇప్పుడు కొంత పెరిగిందికూడా. మొదటి ప్రపంచ యుద్ధానికి ముందు ప్రపంచ వస్త్రోత్పత్తి 2700 కోట్ల చదురపుగజాలుమాత్రమే వుండేది ఇప్పుడు 4050 కోట్ల గజాలవరకూ వస్త్రోత్పత్తి పెరిగింది

అయినప్పటికీ ప్రపంచవస్త్ర వ్యాపారం గత నలభై సంవత్సరాల్లోనూ సగానికిసగం తగ్గిపోయింది. ధరలుమాత్రం విపరీతంగా పెరిగిపోయినవి. 1938 లో గజం నాలుగణాలకు రెండుపైసాలు తక్కువగానేవున్న బట్ట ఈ సంవత్సరం దాదాపు మూడున్నర రూపాయిలు అమ్ముతున్నది

ధరలు ఈ విధంగా పెరిగిపోవడంవల్ల ప్రజలు తమ అవసరాలను చాలావరకు తగ్గించుకోవలసి వస్తున్నది. ప్రజల ఆదాయ ప్రమాణాన్ని వృద్ధి చేయడానికి ప్రస్తుతం అసియా దేశాల్లో జరుగుతున్న ప్రయత్నాలు ఫలిస్తే బట్టకు తిరిగి గిరాకీ ఏర్పడవచ్చును. అప్పుడు వస్త్రోత్పత్తిని ఇంకా హెచ్చు చేయవలసి వుంటుంది.

వస్త్రపరిశ్రమకు సంబంధించిన సమస్త విషయాలనూ విచారించేందుకు కేంద్రప్రభుత్వం ఏర్పాటుచేయనున్న విచారణసంఘం చేనేత పరిశ్రమకు రక్షణకల్పించడానికి ఏమాత్రం ఉపయోగపడదని అప్పుడే కొందరు తీర్పు ఇచ్చివేశారు. అట్టిసంఘంద్వారా సమగ్ర విచారణను జరిపించడం వస్త్ర పరిశ్రమ దృష్ట్యా నేగాక, వాడుకదారుల దృష్ట్యాకూడా చాలా అవసరం.

చేనేత పరిశ్రమకు రక్షణ కల్గించడం ఎంత అవసరమో వాడుకదారులకు బట్టల ధర అందుబాటులో వుండేటట్లు చేయడంకూడా అంత అవసరమే ఒక వర్గానికి రక్షణ కల్గించినందువల్ల మరొక వర్గం నష్టపడటం జరిగితే అట్టి రక్షణ కల్పించి ప్రయోజనం వుండదు

చేనేత పరిశ్రమకు యెట్టి రక్షణను కల్పించినా ఆపరిశ్రమ మిల్లు వస్త్ర పరిశ్రమతో పోటీ చేయలేదు అట్టి పోటీలేకుండా చేసినగాని చేనేత పరిశ్రమ నిలబడదు ఇది మిల్లు యజమానులకు మంత్రులు చేసే విజ్ఞాపనల వల్ల లభించదు శాసనం ద్వారానే చేనేత పరిశ్రమకు ఏ రక్షణైనా కలగాలి. అట్టి శాసనం చేసే సందర్భంలో అన్ని అంశాలనూ సమగ్రంగా విచారించవలసివుంటుంది. ఈ విచారణను, ఈ శాసనాన్ని వీలైనంత త్వరగా చేయడం అవసరం.

భూమి సంస్కరణలు

కేంద్రప్రభుత్వ విధానం: రాజన్‌బాబు ప్రకటన

జలంధర్, సెప్టెంబరు 29: దున్నేవాడిదే భూమి అనేసూత్రం ఒకటి నిర్వచించి ప్రభుత్వం దానిని త్వరలో దేశం అంతటా అమలు జరపటానికి కృతనిశ్చయమైవున్నట్లు, అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ ఈవేళ ఇక్కడ స్పష్టం చేశారు.

పౌనిక సంస్థల సమ్మేళనపత్రానికి సమాధానమిస్తూ, ఆయన ఇలా ప్రసంగించారు:—దేశవిభజనవల్ల పెంగాలు పంజాబూ ఈ రెండురాష్ట్రాలూ చెప్పరాని బాధలకు గురిఅయాయి. కొందిశీకులకు ప్రభుత్వం పునరావాసం కల్పించగలిగిందంటే, అందుకు ప్రజల స్థయిర్యం ప్రత్యుత్పన్నమతి కూడా చాలవరకు తోడ్పడ్డాయి. ప్రజల సహకారం లేనిదే ఇట్టిసమస్యలు ఏదీకూడా పరిష్కారం కావు. పంజాబు ప్రజలు తమ కృషివల్ల ఆహారవిషయకంగా తమరాష్ట్రాన్ని స్వయంపోషకం చేయటమే కాదు; ఇతర రాష్ట్రాలకు కూడా ధాన్యాన్ని సప్లయి చేస్తున్నారు పంజాబురాష్ట్రం ఇలాగే తిక్కన విషయాలలో కూడా ఇతర రాష్ట్రాలకు మార్గదర్శకం కావాలని ఆశిస్తున్నాను. బ్రిటిష్‌కంగల్ ప్రాజెక్టు ఎంతో వ్యయ ప్రయాసలతో కూడిన ప్రాజెక్టే అయినా, తక్కిన అన్ని ప్రాజెక్టులకంటే ఇదే ముందుగా పూర్తి అవుతుందనీ, ఇక ఆతర్వాత పంజాబుకు ఏ కొరతి వుండదనీ, ప్రసాద్‌గారు అన్నారు.

రాజకీయాల ప్రమేయం పెట్టుకోకుండా ప్రజల శ్రేయస్సుకోసం పని చేయండి

సహకారసంస్థలనిర్వాహకులకు మంత్రిసలహా

గుడ్లువల్లేరులో గోడౌన్లకు ప్రారంభోత్సవం

(స్వకీయ విలేఖరి)

బందరు, సెప్టెంబరు 29 మద్రాసు రాష్ట్ర సహకారశాఖామంత్రి డి. సంజీవయ్యగారు, యీ సాయంత్రం గుడ్లవల్లేరు మార్కెటింగ్ సొసైటి గోడౌన్లకు ప్రారంభోత్సవం జరుపుతూ "సహకారసంస్థలకు యాజమాన్యం వహించి నిర్వహిస్తున్నవారిదీ, రాజకీయాలలో ప్రమేయం పెట్టుకోకుండా ప్రజల శ్రేయస్సుకోసం నిజమత్యింగా కృషి చేయా"లని సలహాయిచ్చారు. ప్రారంభోత్సవసభకు చల్లపల్లి రాజాసాహెబ్ గారు అధ్యక్షత వహించారు.

రాష్ట్రంలో అనేక ప్రాంతాలలో గోడౌన్ల నిర్మాణానికి ప్రభుత్వం సహాయం చేస్తున్నదని, అయితే ఆ సహాయంతోకట్టిన గోడౌన్లను, ఎందుకు కట్టారో అందుకుగాక మరోపనికి దుర్వినియోగం చేయడం జరుగుతున్నదని సంజీవయ్యగారు అన్నారు. ఇకమీదటనైనా సహకారసంస్థల నిర్వాహకులు, గోడౌన్లను సక్రమంగా వినియోగించేదరని ఆశిస్తున్నానని అన్నారు.

హైస్కూలు కమిటీ సన్మానం

మంత్రి సంజీవయ్యగారు, వారివంట అడ్డుమల్లి సుబ్బారావు, సుబ్రమణ్యేశ్వర్రావు ఎం ఎల్. ఎ గారలు, డిప్యూటీ పోలీసు సూపరింటెండెంటు, ఎం ఇ రెడ్డిగారు, యీ ఉదయం బెజవాడనుండి యిక్కడకు వచ్చారు ఉదయమే, ఈగ్రుంగంటి రాఘవేంద్రరావు మెమోరియల్ హైస్కూలు సందర్శించారు. అక్కడ హైస్కూలు కమిటీ అధ్యక్షుడు వల్లభ నేని శాపయ్య చౌదరిగారు ఆహ్వానించి స్వాగతమిచ్చారు. తర్వాత మంత్రిగారు జాతీయపతాక ఆవిష్కరించారు. అనంతరం హైస్కూలుకమిటీ తరఫున కార్యదర్శి పాట్లూరి రంగారావుగారు మంత్రిగారికి వినతిపత్రం సమర్పించారు. పాఠశాల భవనవిస్తీర్ణమునకు ప్రభుత్వం గ్రాంటు యిప్పించాలని వినతిపత్రంలో కోరారు. సామాన్యముగా వినతిపత్రాలలో, ఆయా సంస్థలు తమ కోర్కెలన్నింటిని చెప్పుకొనుట పరిపాటి అయిఉండగా, యీ కమిటీవారు ఒకే ఒక కోర్కెను కోరినందుకు మంత్రిగారు సంతోషించారు

విద్యావిషయంలో గ్రామస్థులలో సహకారమున్నందుకు ప్రశంసిస్తు సంజీవయ్యగారిలా అన్నారు "బాలబాలికలందరికీ విద్య నేర్పవలసిన అవశ్యక యెంతైనా ఉంది ఈ విషయంలో పరోక్షజన విద్య చాలా ఉపయుక్తముగాఅవసరముగాకన్పిస్తున్నది. కారణం పరోజనులందరికీ ఓటింగు హక్కుండడం వల్ల, ఆ హక్కును ఎలా ఉపయోగించాలి. దాని పాఠకబాధకాలేవో తెలుసుకోవాలంటే,అక్షరాస్యత ముఖ్యం గనుక విద్యాభివృద్ధి ఆవశ్యకత ప్రభుత్వం గ్రహించి ఉన్నప్పటికీ, పన్నే పరిమితమైన రాబడిలోనూ, విద్యాభివృద్ధికి కావలసిన ధనం వృద్ధి చేయలేని స్థితిలో ఉన్నది. ముఖ్యంగా, యిటీవల పరభాగదేశంలో అరాచకశక్తులు ప్రజ్వరిల్లడం యీ అరాచక నిర్మూలనలో, ఆశించినంతగా ప్రజా సహకారం లభించకపోవడంవల్ల, ప్రభుత్వం, పోలీసుశాఖకు ఎక్కువ డబ్బు ఖర్చుచేయాల్సి వచ్చింది ఈ విధంగా యీ శాఖపై ఖర్చు 8 కోట్లనుండి 7 కోట్ల వరకూ పెరిగింది. ప్రజలలో సహకారం ఉండి, ప్రజలు ప్రభుత్వంతో సహకరిస్తే, పోలీసు శాఖపై పెడుతున్న ఖర్చుతగ్గి, ఆ డబ్బును, విద్యాభివృద్ధికి వినియోగించడానికి వీలౌతుంది

పాఠశాలల ఉపాధ్యాయులు, హైస్కూళ్ళ తరగతుల విద్యార్థులు వయోజన విద్యా కేంద్రాలను పెట్టి, విద్యాభివృద్ధికి కృషి చేయగలరని ఆశిస్తున్నాను."

"ఈ గ్రామంలో, విద్యావిషయమై ప్రజలలో సహకారము ఉండడం బట్టి త్వరలోనే యీ హైస్కూలు కళాశాలకాగలదని ఆశిస్తున్నాను" అని అంటూ మంత్రి సంజీవయ్యగారు, హైస్కూలు కమిటీ వారి సన్మానము పట్ల కృతజ్ఞత తెలిపారు.

హైస్కూలు ప్రధానోపాధ్యాయులు చాపరాల సత్యనారాయణగారు, పాఠశాల కమిటీవారు, యీ గ్రామంలోనూ పరిసర గ్రామాలలోనూ రవయోజన విద్యా కేంద్రములు నడుపుతున్నారని మంత్రిగార్కి తెలియజేశారు.

ఈ కార్యక్రమం పూర్తి అయిన తర్వాత మంత్రిగారు. ట్రావెలర్స్ బంగళాకు వెళ్లి, తమ్ము చూడవచ్చిన వారిని కలుసుకొని మాట్లాడారు.

రైలుపెట్టెల ఫాక్టరీ

[1 వ పేజీ తరువాయి]

12 కోట్ల రూపాయల విదేశీ వాగన్లకు ఆర్డరు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 29 ప్రయాణీకులకు పెట్టెలు, గుడ్సువాగన్లను-12 కోట్ల రూపాయలవల చేసేవాటిని - సప్లయి చేయవలసిందిగా యూరప్ కర్మాగారాలకు ఆర్డర్లు ఇవ్వటం జరిగిందని రైల్వేల ఫైనాన్స్ కమిషనర్ ఎ. కె. చందా ఈవేళ తెలియజేశారు.

"సరుకు 18 నెలలలో దిగుతుందని తెలుస్తున్నది ఆర్డర్లు ముఖ్యంగా బెల్జియం, ఇటలీ, జర్మనీ, ఆస్ట్రియాలకు ఇవ్వబడినవి. ధరలమార్పు ఉండకూడదన్న సూచనకు బ్రిటన్ అంగీకరించనందువల్ల అక్కడి ఆర్డర్లేమీ ఇవ్వలేదు

డీసెల్ ఇంజన్లు: రైలుకార్లు

నీటికొరతఉన్నప్రాంతాల్లోడీసెల్ ఇంజన్లుచాలాఉపయోగిస్తవి కాండ్లా-దీనిమార్గం మొదలైన కొన్ని మార్గాలలో డీసెల్ ఇంజన్లను ప్రవేశపెట్టి పరీక్షించాలని అనుకుంటున్నాము మనదేశంలో బొగ్గుఉత్పత్తేతప్ప నూనె ఉత్పత్తి లేనందువల్ల ఇంతవరకూ డీసెల్ ఇంజన్లను ఇక్కడి వాడటం లేదు. మనసిద్ధికర్మాగారాలు ఏర్పడితరవాతి ఇది సానుకూలం అవుతుంది

కొన్నిచోట్ల దగ్గరి దగ్గరి దూరాలను రైలుకారు సర్వీసులనుపెట్ట నిశ్చయించాము" అని ఆయన వివరించారు.

మదరాసు, సెప్టెంబరు 30 గాంధీ జయంతి సందర్భమున అక్టోబరు 2 తేదీన గవర్నమెంటు ఆర్టు గ్యాలరీకి కీలవు అనీ, మూసివేయబడతాయని గవర్నమెంటు మ్యూజియం సూపరిండెంటు తెలుపుతున్నారు.

ఇండియాలో, క్షామ బాధితులకు రష్యా సహాయం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 29 క్రిందటి శుక్రవారంనాడు ఇండియాకు వచ్చిన రష్యన్ ట్రేడ్ యూనియన్ ప్రతినిధి వర్గనాయకుడు పెరెడ్నిచ్-ఎల్టుకో ఈ అపరాహ్నం యిక్కడ రెడ్‌క్రాస్ సొసైటీ కార్యాలయంలో భారత ప్రభుత్వ ఆరోగ్యశాఖామంత్రి శ్రీమతి రాజకుమారీ అమృత్ కౌర్‌కు రష్యన్ కార్మికుల తరఫున 2 లక్షల 50 వేల రూ. చెక్కు ఒకటి సమర్పించాడు. ఈ ధనం రెడ్‌క్రాస్ సొసైటీద్వారా మద్రాసులోని క్షామబాధితులకు పంపకం చేయబడుతుంది.

ఈ చెక్కును సమర్పిస్తూ ట్రేడ్ యూనియన్ ప్రతినిధివర్గ నాయకుడు పెరెడ్నిచ్-ఎల్టుకో, రష్యన్ శ్రామిక వర్గానికి భారత ప్రజలయెడ ఎంతో సానుభూతి అనురాగమూ వున్నట్లు వక్కాణించారు; మద్రాసులోను మరికొన్ని ఇతరరాష్ట్రాలలోను క్షామానికి గురి అవుతున్న పేదప్రజలకు అవ్యాజ ప్రేమతో తోడ్పాటు సహాయం చేయడానికి నిశ్చయించుకున్నట్లు ఆయన తెలియజేశారు. ఈ 2 లక్షల 50 వేల రూ కాక రష్యన్ ట్రేడ్ యూనియన్ల జనరల్ కౌన్సిలు 10 వేలటన్నుల లగోధుమ, 5 వేల టన్నుల బియ్యాలు, 5 లక్షల పౌండ్ల బ్యాలుకూడా క్షామ బాధితులకొరకు పంపించినట్లూ, ఒకటిరెండు రోజుల్లో ఈ ఆహారపదార్థాలు మదరాసు రేవుకు చేరనున్నట్లూ ఆయన వెల్లడిచేశారు ఈ ఆహారపదార్థాలు మద్రాసులో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ప్రతినిధులకు అప్పగింత చేయబడతాయి.

ఆరోగ్యశాఖామంత్రి శ్రీమతి రాజకుమారీ అమృత్ కౌర్ రష్యన్ ప్రతినిధి ఈ సానుభూతి పదార్థాలకు ఉచిత రీతిని సమాధానమిస్తూ, రష్యన్ ట్రేడ్ యూనియన్ కౌన్సిలుకుతమ కృతజ్ఞతను అందజేయవలసిందిగా అర్థించింది.

మద్రాసురాష్ట్రంలోని స్థితిగతులను పర్యవేక్షించేనిమిత్తం రష్యన్ ప్రతినిధివర్గం ఇక్కడుండించి రేపు బయలు దేరివెళ్లింది. ఈ ప్రతినిధివర్గసభ్యులు ఇండియాలో సుమారొక 15 రోజుల పాటు వుంటారని తెలుస్తున్నది.

కోటముందు సత్యాగ్రహం

మదరాసు, సెప్టెంబరు 30 శ్రీమతి కృష్ణవేణమ్మ బంగారమ్మగార్లు కోట ముందు ఉపవాసదీక్షను కొనసాగిస్తున్నారు. అక్టోబరు 2 దరిమిలా కూడా సత్యాగ్రహం యథాప్రకారం జరుగగలదని ఇటీవలనే స్వామిజీని చూచి వచ్చిన వారివల్ల తెలుస్తున్నది.

ఖోస్లా కమిటీ నివేదికపై ఈ 15 లోగా మద్రాసు ప్రభుత్వం అభిప్రాయం తెలపాలి

ఖోస్లా నివేదిక పైన మద్రాసు ప్రభుత్వాలు అక్టోబర్ 15 లోగా అభిప్రాయాలను పంపాలి. హైదరాబాదుకు సంబంధించిన దల్లా పండికొండ మాత్రమే— వాగు ఇంతకు ముందే పండికొండ కావాలని కేంద్ర ప్రభుత్వానికి తెల్పుకొని ఉన్నారు. పోతే మద్రాసు ప్రభుత్వాభిప్రాయం ఎలా భిన్నంగా ఉండగలదో తెల్పటం కష్టం. ఖోస్లా సంఘం పర్యటన చేసిన తర్వాత మద్రాసు చీఫ్ ఇంజనీర్ శ్రీ వెంకటాచారి, పండికొండ కావాలని మద్రాసు రాష్ట్రంలో ప్రతిపాదించాల్సిన మార్గం వెంటనే తెల్పి స్వయంగా తనిఖీ చేశారు. ఆ మార్గం వెంట తవ్విన కాలవ గండికోటను నింపి ఆపైన పెన్నా వదిదరవకు వస్తుందని అప్పట్లో తేల్చారు. ఈ విధంగా గండికోట నీటివనరు కూడా ఏర్పడుతుందని ఇంజనీర్లు విశ్వసించారు. పండికొండ ప్రాజెక్టు పూర్తిగా పరిశోధింపబడినదే--అది మద్రాసు రాష్ట్రానికికూడా ఉపకరించాల నేటట్లు యీ నిర్మాణపు యెత్తును కొస్త పెంచాలని కూడా సూచింపబడింది. ఊళ్ళను, తోటలను ముంచికట్టే కృష్ణా పెన్నారు ప్రాజెక్టు, పెన్నవద్ద ఇవ్వగలిగే విద్యుచ్ఛక్తి కంటే చాలా ఎక్కువ శక్తిని పండికొండ ఇవ్వగలుగుతుందని ఇంజనీర్లందరికీ తెలుసు. కృష్ణాలోయ అభివృద్ధి పథకం కృష్ణా పెన్నారు కంటే ఎక్కువ ఆహారాన్నిస్తుంది--ఎక్కువ విద్యుచ్ఛక్తినిస్తుంది—దీనివల్ల ఎక్కువ గ్రామాలకు ముంపుబాధ వుండదు— కడప పండ్లతోటలు నష్టపడవు--పైగా ప్రారంభించిన రెండేళ్ళనుంచి ఉపయోగంలోకి రావటం మొదలవుతుంది. సిద్ధేశ్వరం నీటివనరుకు తిరిగి పెద్ద పరిశోధన అవసరం. కృష్ణా పెన్నారు పథకంనుంచి ఒక ఉపనదిని ప్రవహింపచేయటానికి చేసుకున్న ఎత్తును ఉపసంహరించుకోటం—చిట్టకండ్లమట్ లవలానికి తిరిగి అంచనాలు వేసుకోటం—మద్రాసు ఇంజనీర్లకు ఇదిబాగా తెలుసు. పోతే పులిచింతలపరిశోధన, అంచనాలు మిగిలివున్నాయి. పులిచింతల ఏమంత పెద్దని ర్మాణం కాదు. ఖోస్లా సంఘ నివేదికకాను సారం నియమితమయ్యే స్పెషల్ డివిజన్ బిదారుసెల్లో పథకాలను అంచనాలను తయారుచేయకలదు.

ఇక కృష్ణాలోయ అభివృద్ధి అంటే, నీళ్ళు ఉన్నట్లోట్ల నీళ్ల నివ్వటం అనేది పరికోడు విజయవాడ ఆనకట్టనుంచి డెల్టాలో ఒక ఎకరానికి వదిలేనీరు, కావేరి డెల్టాలో వదిలే నీటిలో 5/8 వంతు.అందువల్లనే, కృష్ణాడెల్టాలో పంటలు బాగుండకపోవటం, నీటికర్చు ర్చి, తగాదాలు, ఉద్యోగుల అవినీతి సంభవిస్తున్నాయి. కాబట్టి కృష్ణాడెల్టాకుకూడా కావేరి డెల్టాలోలాగానే నీరివ్వాలని అనటం ఉన్నవారికే ఇంకా ఇవ్వటం క్రిందకు రాదు కర్నూలు కడప కాలవను బాగుచేసి వినియోగించుకుంటే, అది, కృష్ణా పెన్నాయ రాయలసీమలో ఎంతో భూమికి ఉపకరిస్తుందనుకున్నారో, అంత భూమికి పనికి వస్తుంది. పైగా కడప పండ్లతోటలు పాడుగావు కాబట్టి ఇది కూడా వున్నవారికే నీరివ్వటం క్రిందకురాదు

మద్రాసు ప్రభుత్వం రాయల్లో యీ చిన్న నీట వనరులను ఏమాత్రమూ తిలపెట్టనేరదు బుడమేరును భాగుచేయటం విషయంలో అంచనాల రజతోత్సవం ఏనాడో అయి ఉంటుంది. గండికోట, పండికొండలో అవలీలగా వస్తుంది. పంటధార నీటి వసరుకోసం కేంద్ర ప్రభుత్వంతో తంటాలుపడేవారు పడ్తూనే ఉన్నారు. అది మద్రాసు ప్రభుత్వం ఇంతవరకు పట్టించుకోలేదు. తుంగభద్ర పెరుకకాలవను కూడా కేంద్ర మే తవ్వించాలని విజ్ఞప్తులు చేయబడుతున్నాయి పొలాలు మురుగునీటి వరదల్లో మునగకుండగాను, మురుగు పారుదల సర్వంగా జరిగేటట్లుగాను చేయటం తప్ప మద్రాసు ప్రభుత్వం మహా చెయాల్సింది వేరే కనపడటం లేదు— అనేక చిన్న నీటి వనరులకు ప్రభుత్వపు దృష్టి సోకటమే అబ్బురమైంది కృష్ణాలోయ అభివృద్ధి అనే పరికి, మద్రాసు ప్రభుత్వానికి చిన్న నీటివనరులు అడ్డొచ్చాయి. యీ అభివృద్ధి నిర్మాణాలు, పంటనెంటనే లాభాల్నిస్తాయి; రైతులు సజరాజాలుకూడా ఇవ్వటానికి వెనుదీయరు ఆ విధంగా కూడా ప్రభుత్వానికి ధనం వస్తుంది తీరా ముంగు నిర్మించే పండికొండకు ముగురు బాధ్యులు-మద్రాసు ఒక్కటే కాదు—కేంద్రం, హైదరాబాదు కూడా ఖర్చులో భాగస్వాములు

మద్రాసు ప్రభుత్వానికి ఖోస్లా సంఘం చేయబోతున్న నివేదిక, గాడ్గిల్ రెండు నెలలముందే తెలిసింది. అప్పటినుంచి వారి పరోక్ష సూచనలు నివేదిక రచనకు అడ్డు వస్తూనే ఉన్నాయి కొందరు ఆంధ్ర రాజకీయవాగులు, శ్రీ నెహ్రూ వచ్చే నెలలో పర్యటనకు వచ్చినపుడు, తమకు కృష్ణాపెన్నారే కావాలని విన్నవించనున్నట్లు తెలుస్తున్నది.

కార్పొరేషన్ ఎన్నికలు

కార్మిక స్థానాల్లో రెండు కాంగ్రెస్‌కు లభించినవి

మదరాసు, సెప్టెంబరు 30 మదరాస్ కార్పొరేషనుకు నిన్న జరిగిన మిగిలిన స్థానాల ఎన్నికల ఓట్లలెక్కింపును కమిషనరు సి. నరసింహంగారు యీవేళ ఉదయం 8 గంటలకూ మొదలు పెట్టారు. మొదట్లో కాలుసుకార్మిక నియోజకవర్గాల ఓట్లను వారు లెక్కించి ఫలితాలను ప్రకటించారు. కాలుసుకార్మిక నియోజకవర్గాలలో రెండు స్థానాలు కాంగ్రెసుకు లభించాయి. ఒకస్థానం మదరాసు లేబరు యూనియన్ అధ్యర్థికి, ఇంకోస్థానం స్వతంత్ర అభ్యర్థి గెలిచారు.

మిగిలియున్న 7 డివిజనుల వోట్ల లెక్కింపు మధ్యాహ్నం 2 గంటల నుండి జరుగుతుంది.

ఫలితాల వివరాలు

రైల్వే ట్రేడుయూనియన్ నియోజకవర్గం (స్వతంత్ర)

శ్రీ సి పద్మనాభన్ (స్వ)	246
శ్రీ ఎన్. కె మురుగేశన్ (స్వ)	109
మొత్తం	355

శ్రీ సి. పద్మనాభన్ (స) ఎన్నికయినారు.

పెక్సుస్టైలు వర్కర్సు ట్రేడ్ యూనియన్ లేబర్ నియోజకవర్గం

శ్రీ పెరుమాళ్ (మదరాసు లేబర్ యూనియన్)	1282
శ్రీ వేదమూర్తిక్యం (కాం)	112
చెల్లనివి	1
మొత్తం	1395

నాన్‌యూనియన్ లేబర్ నియోజకవర్గం ఉత్తరం (కాంగ్రెసు)

శ్రీ ఎం. పట్టు (కాం)	458
శ్రీ మునుస్వామి (సి. జె ఎఫ్.)	245
శ్రీ గోవిందస్వామి (స్వ)	121
మొత్తం	894

శ్రీ యం. పట్టు (కాం) ఎన్నికైనారు.

నాన్‌యూనియన్ లేబర్ నియోజకవర్గం దక్షిణం (కాంగ్రెస్)

శ్రీ పి ఎస్ లక్ష్మీపతి (కాం)	616
శ్రీ రామస్వామి (సి. జె ఎఫ్)	517
చెల్లనివి	1
మొత్తం	1134

శ్రీ పి. యస్ లక్ష్మీపతి (కాం) ఎన్నికైనారు.

రాయపురం

మొత్తంవోట్లు	10763
బార్నస్ పరమానందం (స్వ)	1938
ఎస్. జేవరత్నం (సి. జె ఎఫ్)	1891
సి ఎ. ధైర్యం (కాం)	1770
జేవరత్నం (స్వ)	55
ఎం. పాండ్యన్	165
మొత్తం పడ్డవోట్లు	6823

పరమానందం గెలుపొందారు.

హార్బర్ డివిజను

మొత్తంవోట్లు	6875
అబీజుద్దీన్ (స్వ)	2009
మహమ్మద్ ఉభయదుల్లా (స్వ)	1067
ఎస్. వి. షణ్ముగం	696
భాదర్ యూసఫ్ (స్వ)	278
మొత్తం పడ్డవోట్లు	4051
చెల్లనివి	1

కోత్వాల్ బజారు

డా॥ పి. అలగసింగరి నాయుడు (ప్రస్తుత సభ్యుడు (స్వ)	1367
కె. మహమ్మద్ ఇబ్రహీం (స్వ)	1221
పి. వి రామారావుపుత్ర (కాం)	1164
ఎస్. ఇ వి. గోపాలన్ (సి జె ఎఫ్)	571
మొత్తం 7967 ఓట్లలో 4428 ఓట్లు పోలైనవి డా॥ అలగసింగరి నాయుడుగారు ఎన్నుకోబడ్డారు.	

పరేశు వాకం

శ్రీ టి. ఎస్. గోవిందస్వామి (కాం) (ప్రస్తుతసభ్యుడు)	4625
డి ఎం కోబిల్	1092
ఎస్. ఆర్. జార్జి (సి. జె. ఎఫ్)	924
జె డబ్ల్యు డి. జేసుదాసన్	78
మొత్తంఉన్నవోట్లు 12235 పోలైన ఓట్లు 6720. గోవిందస్వామి (కాం) నెగ్గారు.	

మద్రాసు, సెప్టెంబరు 30. త్యాగరాయనగరం శాంతివిద్యాలయంలో గాంధీజయంతి సందర్భాన ఎం. పి. శివజ్ఞానగ్రామణి 1 వ తేదీ సాయంత్రం 4-30 గంటలకు ఉపన్యసిస్తారు

చిత్తూరు మునిసిపల్ ఎన్నికలు

6 గురి ఎన్నిక గురించి సబ్‌కోర్టులో దావాలు

చిత్తూరు, సెప్టెంబర్ 29 ఈ పురపాలక సంఘానికి కొత్తగా ఎన్నికైనట్లు ప్రకటింపబడిన సుగంధమ్మ, రఘుపతిశెట్టి, జి గురవప్పనాయుడు, బి. సుబ్రహ్మణ్యంశెట్టి, మిట్టా కృష్ణయ్యశెట్టి, ఎ కె అబూబాకర్‌ల ఎన్నికలను రద్దుచేయాలని కోరుతూ పేరు పజ్ కోర్టులో దావాలు దాఖలైనవి పిటిషనుదారులు పిటిషనులో తమ ఆక్షేపణలకు తాము ఎన్నికైనట్లు ప్రకటించాలని కూడా తమ పిటిషన్లలో కోరారు. ప్రతివాదులు ఎన్నికలలో అక్రమాలు చేశారని వాదులు ఆరోపించారు. ప్రతివాదులుగా పేర్కొనబడ్డవారిలో మొదటి ఇద్దరు 5 వ వార్డుకు తిర్వాతి వారు వరుసగా 10, 11, 12, 14 వార్డులకు ఎన్నికైనారు వార్డుల వారీగా వాదుల పేర్లు 5 డా॥ ధర్మవేణి అమ్మ 10-ఎం. గోవిందస్వామి శెట్టి 11-జి రామమూర్తి 12-సి. ఎ. జేవేళ మొదలి 14-ఆర్. భాస్యం మొదలి స్వ వి

సి ఎ. ధైర్యం (కాం)	1770
జేవరత్నం (స్వ)	55
ఎం. పాండ్యన్	165
మొత్తం పడ్డవోట్లు	6823

పరమానందం గెలుపొందారు.

హార్బర్ డివిజను

మొత్తంవోట్లు	6875
అబీజుద్దీన్ (స్వ)	2009
మహమ్మద్ ఉభయదుల్లా (స్వ)	1067
ఎస్. వి. షణ్ముగం	696
భాదర్ యూసఫ్ (స్వ)	278
మొత్తం పడ్డవోట్లు	4051
చెల్లనివి	1

కోత్వాల్ బజారు

డా॥ పి. అలగసింగరి నాయుడు ((ప్రస్తుత సభ్యుడు (స్వ)	1367
కె. మహమ్మద్ ఇబ్రహీం (స్వ)	1221
పి. వి రామారావుపుత్ర (కాం)	1164
ఎస్. ఇ వి. గోపాలన్ (సి జె ఎఫ్)	571
మొత్తం 7967 ఓట్లలో 4428 ఓట్లు పోలైనవి డా॥ అలగసింగరి నాయుడుగారు ఎన్నుకోబడ్డారు.	

పరేశు వాకం

శ్రీ టి. ఎస్. గోవిందస్వామి (కాం) ((ప్రస్తుతసభ్యుడు)	4625
డి ఎం కోబిల్

దక్షిణ రైల్వే

రాయపురం రైల్వే స్టేషను డిపో వద్దను, బిల్లివాకముతో పాటు మద్రాసు గ్రేయింగ్ షెడ్డును 1-11-1952 తేదినుండి పరకులు నిర్వహించుట

రాయపురం రైల్వే స్టేషను డిపో వద్దను, బిల్లివాకముతో పాటు మద్రాసు గ్రేయింగ్ షెడ్డును 1-11-1952 తేది మొదలు ఆరు నెలలవరకు గాని యీలోపుగా గ్రేయింగు షెడ్డు అర్హతపత్రము నిర్వహించిన యెడల అంతవరకు గాని పరకులు నిర్వహించు పనులకు టెండర్లు కోరబడుచున్నవి

టెండర్లు నిర్ణీత పారములో పంపవలెను పారము ఒకటికి రూ 1/- (ఒక రూపాయి మాత్రమే) సూపరింటెండెంట్ కాస్టింగ్ యార్డు, దక్షిణ రైల్వే, పెరంబూరు, మద్రాసుకు వ్రాయవలెను.

టెండర్లు పెట్టదలచిన వారు, టెండరు ఫారము ఖరీదు క్రింద నొక్కిన సొమ్ముకు మద్రాసు దక్షిణ రైల్వే సూపరింటెండెంటు అండ్ కాషియరు వద్ద యివ్వబడు అఫీషియల్ రసీదును చూపించి దీనిని పంతికము చేసిన వారి ఆఫీసు నుండి దీనిని నిబంధనలతో పాటు టెండరు ఫారము పొందవచ్చును. టెండరు ఫారము ఒకటికి మరియొకటి కూడ పనికొనుచుండు. దాని ఖరీదు వాపసు చేయబడదు.

నిర్ణీతమైన ప్రోఫార్మాలో ఒరిజినలులో రాబడినవు, చెల్లుబడి సర్టిఫికేటు దాఖలు చేసినవి, టెండర్లు విచారింపబడును ఇతర నిబంధనలు కాంట్రాక్టు క్లియరెన్సు సర్టిఫికేటు ప్రోఫార్మా దీనిని పంతికము చేసిన వారి ఆఫీసు నుండి ఉచితముగా పొందవచ్చును

పన్ను విధింపదగిన రాయితీలు లేక, అందువల్ల పన్ను చెల్లుబడి సర్టిఫికేటు ప్రోఫార్మాలో పంపలేని టెండరుదారులు అవిధంగా ఒక ప్రమాణ మూలకమైన అఫిడవిటును వ్రాసి దానియందు ధర్మకంటర్సు అఫిసరు చేత సూచింపబడి పంపవలెను. 30-10-1952 తేదీ సాయంత్రము గా ధర్తిచేసిన టెండర్లు దాఖలు చేయబడును

కంట్రోలర్, (గ్రేయింగ్ పాళ్ళు) కంట్రోలర్ ఆఫ్ గ్రేయింగ్ పాళ్ళు ఆఫీసు, దక్షిణ రైల్వే, మద్రాసు ఎగ్మోర్ స్టేషన్ బిల్డింగ్సు, మద్రాసు-1. 39-9-52

హైదరాబాద్ మార్కెట్ ధరలు

(పప్పయిదారు సుబ్బా బుచ్చయ్య గారి వంగడాలు.)

హైదరాబాద్, సెప్టెంబరు 30.

బంగారం తు. 1-8	104-8-0
వండి 100 తు.	182-8-0
పసుపు పల్లా	87-57
పెసలు	54-0-0-57-11-0
కందులు	53-0-0, 55-8-0
మినుములు	61-0-0-65-0-0
లంకెలు	59-0-0
ఉలవలు	41-42-0-0
కందిపప్పు పెద్దది	76-78
కందిపప్పు చిన్నది	72-74
పెసరపప్పు	84-84-8-0
మినప పప్పు	86-0-0-88
పెరుశెనగపప్పు	77-83-0-0
ఆముదాలు	71-9-0-73-8-0
చింతపండు	57-66
మిర్చి	60-0-0 105-0-0
కుసుమలు	51-0-0 54-10-0
ధనియాలు	10-0-0 11-0-0

దక్షిణ రైల్వే

నోటీసు

బిల్లుపురం - కూడూరు సెక్షనులో, తిరుపతి - కూడూరు రెండు స్టేషనుల మధ్యను ఉన్న చిన్నూరు స్టేషను 1-10-1952 నుండి రిజర్వేషనులకు మూసివేయబడును 1-10-1952 నుండి అములులోకి రానున్న టైమ్ టేబిల్సు నెం. 8 లో పేర్కొనబడిన చిన్నూరు స్టేషను కూడా రిజర్వేషనులు తెరచి యుంచబడునని తెలియచేయబడినది చూపబడి యున్నది 1-10-1952 నుండి చిన్నూరు స్టేషనుకు రైలు బండ్లు ఆగవని ప్రజలకు తెలియచేయవలసినదిగా కోరబడినది.

మద్రాసు స్మాల్ కాజెస్ కోర్టు

దావా నెం 4926/1952.

వాదులు: పి పర్వతవారాయణ చెట్టి, కోటిలింగము చెట్టి & కంపెనీ, ప్రతివాది: కోదూరి విశ్వనాథం

వాదులకు ప్రతివాది కాకినాడలో తీసుకొనిన 1,120 9-6 లు, వడ్డీలు రాబట్టు కొనుటకు వాదులు పై దావా వేసినారనియు, పదకు దావా చీఫ్ జడ్జిగారి యెదుట విచారణకు 9-10-1952 తేదిన వాయిదా వేయబడినదనియు ప్రతివాది పదకు వాయిదాకు హాజరు కానందున యీ దావా ఆతని పరోక్షములో తీర్పు ఇవబడునని నోటీసు జారీ చేయబడినది

పి. పెద్దన్నయ్య, వాదుల అడ్వకేటు

శరాలహారిణి

కడుపునొప్పులకు అత్యద్భుతమైన కడుపును పిసినే శూలనొప్పులు అందరు యీ వ్యాధిగల రోగికి తగ్గుగోళకములను వైద్యమునకు యందును. తరించవారివ్వు [illegible] మంత పేగులు అక్కడుట, కడుపు ఉబ్బరము, పుల్లెక్కుట, తిక్కట్టు, వాంతులు, మొదలగు లక్షణములు వుండును యీ వ్యాధి ఎన్నిసంవత్సరములనుంచి యుండినను ఏ పదార్థములో యుండినను ఎంత రోదవుప్పు వేసియుండినను గ్యారంటీగా బాగుచేయబడును. అపరేషన్ అనవసరము 15 రోజుల వరకు 20-0-0 ఉ 6-0-9 ఉ అడ్వాన్సుగా పంపవలెను.

డాక్టరు. పి సుబ్రహ్మణ్యం, లక్ష్మీపురం - బెల్లూరు జిల్లా.

బ్రాంచీలు: 177 గోపింద్వాలయర్ వీధి, మద్రాసు - 1 హోల్డ్ మెడికల్ హాల్, గవర్నమెంటు వారి ఎదుట, విజయవాడ

మీ గృహమును చిన్న థియేటరుగా చేయండి!

"వెస్టర్" (Wester) బ్రాండు ఆఫరికన్ మాడల్ ప్రొజెక్టర్ (ఫిల్మ్ ప్రొజెక్టరు) ఉపయోగించండి. మీ అభిమాన తారల [illegible] కన్కా. ఇంకా యితరులను వైద్య. గాత్ర తరంగమములో 35mm సినిమా పిక్చరు చిత్రములద్వారా ఆనందించండి. "వెస్టర్" ప్రొజెక్టరు ఇనుముతో తయారు చేయబడి, సినిమా ఫిల్మ్ లెన్సులో బిగించబడి, వేడిని రేక కలిగించు విధముగా నిర్మించబడి, కార్బన్ ఫిలిమును చూడవచ్చును. [illegible] సినిమా [illegible] ఉపయోగించును. ధర రు 10/- ప్రత్యేక రకము రు 15/- స్టాండింగు బోర్డుతో ప్రత్యేకము.

INDO-BRITISH Co, P B 1199 (A P M) DELHI 6



నాజూకైన నా గుడ్డలను సౌమ్యమగు 501 స్పెషల్ సబ్బుతో వుతికితే అవి ప్రకాశవంతంగా శుభ్రంగా క్రొత్తవాటివలె వుంటాయి.

501 వాషింగు సబ్బులతో

యింటివద్ద [illegible] ఉపయోగించుట కాకుండా కేశిక పరియు చాల చవక కూడా.

ది టాటా ఆయిల్ మిల్స్ కంపెనీ,

క్రీడా రంగం

ఢిల్లీ ఫుట్‌బాల్‌లో తూర్పు బెంగాల్ గెలుపు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 29: నేటి సాయంత్రం ఢిల్లీ కాకీ ఎల్స్ ఫుట్‌బాల్ టూర్నమెంటు ఫైనల్సులో తూర్పు బెంగాల్ జట్టు గూర్ఖా రైఫిల్స్ జట్టును ఓడించి (4-0) ట్రోఫీని సంపాదించింది. గూర్ఖాజట్టులో ప్రముఖుడయిన ధన్ బహదూర్ నేటి ఆటలో పాల్గొనలేదు.

తూర్పు బెంగాల్ జట్టులో ఫణరాజ్ మూడుగోలులు చేశాడు.

తూర్పు బెంగాల్ జట్టు: ఘటక్ (గోల్ కీపర్) మల్లిక్, బోస్, గోకుల్ చందన్ సింగ్, ముఖర్జీ, రాయ్, పంకజ్, ఫణరాజ్ అహమ్మద్, కృష్ణ.

ఆలిండియా రగ్గర్ టూర్నమెంటు

కొలంబో, సెప్టెంబర్ 29: ఆలిండియా రగ్గర్ టూర్నమెంటు తొలి రౌండులో ఈ నేడు బాంబే జింఖానా జట్టు సర్వీసెస్ జట్టును ఓడించింది బాంబేజట్టుకు 8 పాయింట్లు (1 గోలు) వచ్చినవి, సింగపూర్ సివిలియన్స్ బెంగాల్ రైఫిల్సునూ (9-0) సిలన్ బార్బేరియన్స్ కరాచి జట్టునూ (5-0) ఓడించారు.

రగ్గర్ ఆంటే చేతులు కూడా ఉపయోగించటానికి వీలున్న ఫుట్‌బాల్ ఆట దీనినే రగ్బీ ఫుట్‌బాల్ అని అంటారు.

బొంబాయి వాడ్మింటన్

బొంబాయి, సెప్టెంబర్ 29: ఇండియా ప్రముఖ బాడ్మింటన్ యోధుడు దేవేందర్ మోహన్ నేడిక్కడ టి ఎస్. పీర్ ను ఓడించి (9-15,15-9 15-6) బెస్టర్న్ ఇండియా బాడ్మింటన్ ఛాంపియన్ షిప్‌ను సాధించాడు ఇప్పటికి పరస్పరం అయిదు పార్టు ఆడితే దీనిని సాధించాడు.

శ్రీలక్ష్మింగిల్స్ మిసెస్ ఎస్ పట్వర్ధన్ మిసెస్ లోట్వాలాను ఓడించి తన ఛాంపియన్ షిప్పును నిలుపుకున్నది మిక్స్‌డ్ డబుల్స్‌లో మోహన్, ఫెరీరా, మిస్ రేగలను ఓడించాలు.

మద్రాసు వెయిట్ లిఫ్టింగ్ పోటీలు

మద్రాసు, సెప్టెంబర్ 29: మద్రాసు సిటీ ఎమెచ్యూర్ వెయిట్ లిఫ్టర్స్ ఎసోసియేషన్ వారు నిన్న రాత్రి ఎగ్మోరులో బరువు నెత్తటం, శరీర పౌష్టిక పోటీలను జరిపారు. పద్మశాలిన్ జంఖానాకు చెందిన శివశంకరన్" మిస్టర్ మెడ్రాస్ 1952 బిరుదును పొందాడు దేవహాన్ పోటీకి 8 మంది, బరువు నెత్తు పోటీలకు 15 మంది పోటీ చేశారు.

లొంటం వెయిట్ తరగతి- రాజేంద్రబాబు (భానుజిమ్నాషియం) 465 పౌండ్లు ఎల్ కన్నబిరాన్ (రఘుజిమ్నాషియం 453, డబ్లియు ఎం. లోకే (వై. యం బి. ఎ) 450, ఫెదర్ వెయిట్— ఎన్ సత్యనారాయణ (స్టాన్లిమెడికల్) 475 ఎం. లోకయ్య (వై యం బి. ఎ) బి. గంగాధరన్ (భాను జిమ్నాషియం) 454 లైట్ వెయిట్— బి. ఎల్. సుబ్రమణ్య (రవి జిమ్నాషియం)520, రామయ్య (భానుజిమ్నాషియం) 485, బి టి పర్నాండెజ్ (రవి జిమ్నాషియం 455 మిడిల్—ఆర్. కర్వర్ధన్ (రవి జిమ్నాషియం 500 పౌండ్లు వై యం సి ఎ) 480, ఎస్, ఎస్ పరమశివన్ (వై. యం ఒ. ఎ) 435.

శరీర పౌష్టిక పోటీలో రెండు వ స్థానం కాలన్ (వై. ఎం బి. ఎ)కి వచ్చింది

మద్రాసు చెడుగుడు పోటీలు

మద్రాసు రాష్ట్ర కబడ్డీ ఎసోసియేషన్ వారు సైదాపేట వై. ఎం. సి ఎ. గ్రౌండ్సులో అక్టోబర్ 23, 24, 25 తేదీలలో ఇన్విటేషన్ టూర్నమెంట్లు జరుపుతారు. అందులో పాల్గొన్న ఆటగాళ్లలో నుంచి ఒక జట్టును ఏరుకుని నవంబరులో జరిగే మధ్యప్రదేశ్ వ్యాయామ విద్యావారోత్సవాలకు పంపుతారు. దరఖాస్తులు అక్టోబర్ 15 లోగా సెక్రటరీ, మెడ్రాస్ స్టేట్ కబడ్డీ ఎసోసియేషన్, వై. ఎం. సి. ఎ. కాలేజి, సైదాపేట, మద్రాసు అనేచిరునామాకు పంపాలి

ఆంధ్రరాష్ట్ర చెడుగుడు పోటీలు

నూజివీడు, సెప్టెంబరు 27 ఈనెల 22 వ తేదీనుంచి ఇక్కడ ఆంధ్రరాష్ట్ర చెడుగుడు పోటీలు నూజివీడుస్పోర్టింగ్ క్లబ్ యాజమాన్యాన జరుగుతున్నవి. పట్టుపక్కల, ఎంతో దూరం ఉన్న గ్రామాలనుంచి వేలకొద్ది జనం పోటీలను చూచి ఆనందిస్తున్నారు నూజివీడు వై వీరహనుమాన్ జట్టులో ఉన్న తంగిరాల అవధాని (తెనాలి) చాలా నైపుణ్యంతో ఆడి ప్రశంసలను పొందుతున్నాడు.

ఇప్పటివరకూ ఫలితాలు: 22 వ తేదీ--సత్యనారాయణ మెమోరియల్ జట్టు (గంపలగూడెం) పెదఅవుట పల్లి మిత్రబృందాన్ని, గొల్లపూడి ఎన్. ఆర్. వి. మెమోరియల్ జట్టు నూజివీడు రెయిన్‌బో స్పోర్టింగ్ క్లబ్బునూ ఓడించినవి.

23 వ తేదీ—నూజివీడు వై వీరహనుమాన్ జట్టు పెదపాడు వై ఆంధ్రా జట్టునూ, వీరవల్లి గూడెం సేవనల్ జట్టు గొల్లపల్లి శివాజీజట్టునూ, పెదపాడు వై ఆంధ్రా జట్టు ఎన్ జట్టునూ, నూజివీడు శివాజీజట్టు విప్పన్నపేట బాలకృష్ణజట్టునూ ఓడించినవి

24 వ తేదీ—గుడివాడ బాపూజీ మెమోరియల్ జట్టు నూజివీడు శివాజీ జట్టునూ, బల్లూరి రామకృష్ణపరమహంస జట్టు తిరువూరు సిస్టెలర్స్ జట్టునూ ఓడించాయి

25 వ తేదీ- గంపలగూడెం యంగ్ టీం వట్టి గుడిపాడు స్పోర్టింగ్‌క్లబ్ (బి) జట్టునూ, పెదపాడు వై ఆంధ్రాజట్టు వీరవల్లిగూడెం సేవనల్ జట్టునూ ఓడించినవి.

26 వ తేదీ- నూజివీడు వైవీరహనుమాన్ జట్టు ఉప్పులూరు ఎన్. ఒ పి కృష్ణాజట్టునూ, తిప్పనగుంట రెడ్ ఆర్మీ జట్టు నూజివీడు తాళాజీజట్టునూ, బల్లూరు రామకృష్ణ పరమహంసజట్టు కొత్తులపాడు 'చెరకూరు బ్రదర్స్' జట్టునూ పెరికీడు జంక్షన్ స్పోర్టింగ్‌క్లబ్ 'ఎ' జట్టు గుడివాడ బాలాజీ మెమోరియల్ జట్టునూ, తిప్పనగుంట రెడ్ ఆర్మీజట్టు గంపలగూడెం 'బి' జట్టునూ, ఓడించినవి.

27 వ తేదీ- నూజివీడు వైవీరహనుమాన్ జట్టు పెదపాడు వై ఆంధ్రాజట్టునూ, చిట్టూరు విశాఖాంధ్రజట్టు గంపలగూడెం సత్యనారాయణ మెమోరియల్ జట్టునూ ఓడించినవి.

మొత్తం 40 టీములు ఇందులో పాల్గొంటున్నవి. కార్నివాలో తెప్పలతో తిగజట్లన్నీ ఇందులో ఉన్నట్లు భావించబడుతున్నవి.

కోలవన్ని సుబ్బయ్యగారు రెఫరీగా పనిచేస్తున్నారు. (ఎ. వి.)

జాతీయ పునర్నిర్మాణంలో మహిళలు నిర్వహింపవలసిన బాధ్యత

తదనుగుణంగా విద్యావిధానం మారాలని రాష్ట్రపతి రాజన్ బాబు ఉద్ఘాటన

జలంధర్, సెప్టెంబర్ 29: "స్వతంత్ర భారతంలో మహిళలు జాతీయ పునర్నిర్మాణ కార్యకలాపాల్లో సముచితమైనపాత్ర వహించాల్సి వున్నది మన ప్రస్తుత విద్యా విధానమును పరిశీలించినప్పుడే యిది సాధ్యమవుతుంది" అని భారత రిపబ్లిక్ అధ్యక్షులు డా॥ రాజేంద్ర ప్రసాద్ నేడు యిక్కడ ఉద్బోధించారు.

అధ్యక్షుడు కన్యామహా విద్యాలయ స్నాతకోపన్యాసం చేస్తూ స్త్రీ విద్య యొక్క ముఖ్యమైన విషయాలను వివరించి ఇలా అన్నారు. "స్త్రీ దేవతా స్వరూపిణి, జగద్ధాత్రి, మానవసంఘ క్షేమమునకు, అభివృద్ధికి మూల భూతమైన పూజనీయురాలు. ఈ పూజనీయురాలి ద్వారా మహిళలు గృహములలోను, వలపలను గూడా సంఘము యొక్క సర్వతో ముఖాభివృద్ధికి కృషి చేయవచ్చును మన ఆశయములు ఎంతో ఉదారమైనవైనా, మన పెట్టి ప్రభుత్వ విధానము మన నెరవేర్చినా, మన ఆర్థిక, సాంఘిక తత్వము ఎంతో ఉదారము, న్యాయము అయినా మనముందుతరములవారు శారీరక పౌష్టవము, మానసిక పౌష్టవము కలిగి వుంటే నెగాని మన దేశము శాశ్వత శాంతి సుఖములను అనుభవించజాలదు కనుక కార్యాలయాలలోను, ఫాక్టరీలలోను స్త్రీలు వహించే పాత్రకంటే గృహములలో స్త్రీలు నిర్వర్తించే పాత్ర ప్రధానతరమైనదని నా అభిప్రాయము. ఇలా అనడంవల్ల స్త్రీలు తమ యింట్లలోనుండి కదలరా దని నా ఉద్దేశ్యం కాదు. స్త్రీలు తమ గృహకృత్యములను నిర్వర్తిస్తూ వివిధ పాంథ కొత్తవృద్ధి కార్యక్రమాల్లో పాలుపడడానికి సహజమైన హక్కు, పురుషులతో సమానమైన హక్కు మహిళలకు వున్నది. స్త్రీ తన తెలివి తేటలను, శక్తిసామర్థ్యములను తన దేశము తన అభివృద్ధికి మాత్రమే గాక సంఘం అంతటి అభివృద్ధికి వినియోగించినప్పుడే నిజమైన స్వాతంత్ర్యము స్వేచ్ఛలభిస్తుంది

ప్రస్తుత విద్యా విధానాన్ని పునర్నిర్మాణం చేయాలి అవసరము. ఈ పునర్నిర్మాణంలో విద్యా బోధనా సంస్థలు మహత్మ్యుని బయోతిలీస్ పద్ధతి ని అవలంభించే యెడల చాలా లాభం కలుగుతుంది బయోతిలీస్ పద్ధతివల్ల విద్యార్థులు విద్యాధరులు తులవడం మాత్రమే గాక స్వశక్తిపై ఆధారపడగల వారు, అర్థవంతులుగూడా అవుతారు; కాయకష్టం యొంతో గౌరవప్రదమైనదనీ విద్యార్థులకు తెలుస్తుంది. ఈ పద్ధతి విద్యార్థుల సర్వశక్తులను అభివృద్ధి చేస్తుంది స్త్రీ విద్యావిషయమై పరస్పర విరుద్ధములైన రెండు అభిప్రాయాలు వున్నాయి ఒకరు బాలురను బాలికలను కలిపి చదువుచేయాలని అంటుంటారు కాని మరి కొందరు తెగవారు ఇది యొంతమాత్రమూ పనికిరాదని అంటున్నారు వీనిలో ఏది ఉత్తమమైనది, దేనివల్ల మనసంస్కృతి, సాంఘిక సంపాందు తుంది? అనే విషయాన్ని జాగ్రత్తగా విచారించాలి. మధ్యేమార్గం అవలంబించడం పరమంజసమని నాస్వకీయాభిప్రాయము'

స్వార్థరహిత సేవ అవసరము

స్వాతంత్ర్యంవల్ల చేకూరిన భాగ్యతను నిర్వర్తించడానికి స్వార్థరహిత సేవఅవసరమనిఅధ్యక్షుడు చేతుయిక్క సెహిరంగ సభలో ఉపన్యసిస్తూ ఉద్బోధించారు "మనకు స్వాతంత్ర్యం చేకూరింది కనుక యిప్పుడు ప్రజలు ఆకలిబాధను నిరుద్యోగమును, నిరక్షరాస్యతను నిర్మూలించడంప్రజల కర్తవ్యము. వ్యక్తులు సేవా ధర్మమును అవలంభించి యెడల దేశం సౌభాగ్యసమృద్ధులు అవుతుంది. జీవితావసరాలను చేకూర్చుటంలో ప్రజలుప్రభుత్వానికి తోడ్పడాలి దొంగవ్యాపారాలకు ఉత్తర్తిదారు అ రకులు ఎంతో భాగ్యశాలి కొనేవారు గూడా అంతే భాగ్యులు కనుక ప్రజలు తమదౌర్బల్యమును అధిగమించి అనీతిని, దొంగ వ్యాపారాన్ని అరికట్టాలి ప్రపంచం విషమ స్థితిలో వున్నది. వివిధ దేశాలవారు యుద్ధానికి సన్నద్ధులవు తున్నారు కనుక మనోత్సుడు బోధించిన శాంతిసందేశాన్ని ప్రేమసందేశాన్ని యావత్ ప్రపంచానికి అందజేయడం మన కర్తవ్యమై వున్నది" అని అధ్యక్షులు డా॥ రాజేంద్రప్రసాద్ ప్రవచించారు.

మద్రాసు-బొంబాయి పార్సెల్ ఎక్స్‌ప్రెస్

1952 అక్టోబరు 1 వ తేదీనుండి మద్రాసు బొంబాయిలమధ్య వారానికు మూడుదినములు పార్సెలులు సరాసరి రవాణాచేయు ఎక్స్‌ప్రెసు సర్వీసు ప్రవేశ పెట్టబడుచున్నది ఈ పార్సెల్ ఎక్స్‌ప్రెస్ బండి మద్రాసునుంచి మంగళవారములు, గురువారములు, శనివారములు బయలు దేరును. ఈ మొదటిబండి మద్రాసు నుండి 2-10-1952 మంగళవారం బయలుదేరును రాయచూరుకు అవతల స్టేషన్లకు పార్సెలులు దారిలో ఆలస్యములేకుండా పైన తెల్పినదినములలో ఎక్స్‌ప్రెస్ సర్వీసుకు అందించుటకు వీలుగా దక్షిణరైల్వే కేంద్రప్రాంతాలు ట్రాఫిక్ జిల్లాలు బెజవాడ, గుంటూరు, రాయపురములలో మాత్రమే వారమునకు మూడుదినములు తీసికొనబడును రాయచూరు అవతల స్టేషనుకు చేరవలసిన కన్సైన్‌మెంటు తీసికొనబడు దినములు ఆ స్టేషన్‌మాస్టర్ నుంచి తెలిసికొనవచ్చును ఇతర దినములలో, రాయచూరు, సంతికల్లు మార్గములోని మన్నుస్టేషన్లు, రేణిగుంట మార్గములోని మన్నుస్టేషన్లతో పాటు, రాయచూరుకు దిగువస్టేషన్లకు కన్సైన్‌మెంటు తీసికొనబడును తిరుగు మార్గమున రాయచూరునుండి ప్రస్తుతము ఇటిపద్ధతి ప్రకారం పెట్టబడుటలేదు. కనుక ఇప్పటికలరేటే పార్సెలులు అన్ని దినములలోను తీసికొనబడును

సూయిజ్ ప్రాంతరక్షణ

బ్రిటిష్ యుద్ధమంత్రిప్రకటనకు ఈజిప్టు అధిక్షేపణ

కైరో, సెప్టెంబరు 29 సూయిజ్ కాలువ ప్రాంతాన్ని గూర్చి, బ్రిటిషు యుద్ధమంత్రి చేసిన ప్రకటనను గూర్చి ఈజిప్టుప్రభుత్వం తన అధిక్షేపణను బ్రిటిషు రాయబారి కాల్ఫరీచ్చర్టు వద్దకు అందజేసినట్లు తెలుస్తున్నది.

బ్రిటిషు యుద్ధమంత్రి అంథోనీ హెడ్ ఈ సూయిజ్ కాలువ ప్రాంతాన్ని బోగోట్టుకోవడం బ్రిటన్‌కు నష్టమే అయితే అది తీర్చరానిదనుకోరు అన్నాడు. అతిర్యాతి బ్రిటనులో ఈ ప్రాంతం బ్రిటన్‌కు అవసరం; దానికి వేరే ప్రత్యామ్నాయం ఏమీ లేదు.

ఆస్ట్రేలియా అణుశక్తి పరిశోధనలు

వాషింగ్టన్, సెప్టెంబరు 30: ఆస్ట్రేలియాలో తాను జరుపుతున్న అణ్వస్త్ర పరీక్షలనుగూర్చి బ్రిటన్ అమెరికాలు ఎట్టి సమాచారాన్ని గాని అందజేయలేదని తెలుస్తున్నది

1946 లో అమెరికన్ కాంగ్రెస్ అణుశక్తిరహస్యాన్ని రహస్యంగా వుంచడానికి నిర్ణయిస్తూ ఒక బిల్లును చేసిన అనంతరంనుంచి అమెరికా ఒక్క రహస్యాన్నీ బ్రిటన్‌కు చెప్పలేదని, దానికి బదులు తీస్కుకోవడంకోసమే బ్రిటన్ ఇప్పుడు ఈ బాంబునుగూర్చిన రహస్యాన్ని దేన్నీ అమెరికాకు తెలియజేయలేదని అభిజ్ఞులు అంటున్నారు.

అమెరికా అధికారవర్గాలవారు తెలుసున్నదాన్ని బట్టివారికి ఈబాంబు ఉదంతాన్నిగూర్చి పత్రికల్లో ఏమి పడిందో అదేగాని, వేరే ఇంకా ఇతర సమాచారం ఏమీ తెలియదని తెలుస్తున్నది.

ఉస్మానాబాద్ ప్రజల స్వయంకృషి

ఉస్మానాబాద్, సెప్టెంబరు 29: ఉస్మానాబాద్ జిల్లాకు చెందిన ఆయిదు తాలూకాలలోని 32 గ్రామాల ప్రజలు కలిసి కొన్ని నెలలు స్వయంకృషి చేసి అద్భుత కార్యాలు సాధించినట్లు అధికారవర్గాలకు నేడు తెలియచేసింది. ఈ ప్రజలు ఈ వ్యవధిలో 32 బావులు, ఒక చెరువు, ఒక హైస్కూలు, ఒక బాలికల మిడిల్ స్కూల్, 6 ప్రాథమిక పాఠశాలలు, రెండు ఆస్పత్రులు, రెండు మైళ్ల రోడ్డులను నిర్మించారు

వీటికి అయిన 6 లక్షల రూపాయలలో ప్రభుత్వం 50 వేలను మాత్రమే ఇచ్చింది.

అంతర్విభేదాలనునిర్మూలించుకొని దేశశ్రేయస్సుకు కృషి చేయండి

—రాజన్‌బాబు ఉద్బోధ

జలంధర్, సెప్టెంబరు 29: అధ్యక్షుడు రాజేంద్ర ప్రసాద్ ఈ అవరాజ్ఞం ఇక్కడ ఒక బ్రహ్మాండమైన జన సమావేశంలో ఉపన్యసిస్తూ, మన కష్టాలన్నిటికీ మూలం మన లోని అంతర్విభేదాలేనని, వీటిని నిర్మూలించుకొని ఐకమత్యాన్నీ చారిత్రాన్నీ నిర్మించుకొని దేశశ్రేయస్సుకోసం పాటుపడాలనీ విజ్ఞప్తి చేశారు:

గాంధీజీ వదలిపోయిన వారసత్వానికి ఆయన మహత్మాదేశ పౌరులకి మనం పాత్రులమై, ప్రపంచ శాంతి సంరక్షకులం కావాలి

స్వాతంత్ర్యం వచ్చినతర్వాత ఈ అయిదేళ్లలో భారత ప్రజలేమి, ప్రభుత్వ మేమి పూనుకొని సాధించిన పనులు చూస్తే నాకవి ఏవిధంగాను స్వల్పమైనవిగా కన్పించడంలేదు; ముందు ముందు మనం యింకా ఘనమైన కార్యాలు సాధించగలమని నే ఆశాభావం. భవిష్యత్తునుగూర్చి ఒక విశ్వాసం నాలో గాఢంగా ఉద్యోతితం అవుతున్నాయి

గాంధిమహాత్ముని నాయకత్వాన మనం స్వాతంత్ర్యాన్ని సాధించగల్గామంటే అది ఒక అబ్బురం కాదు. ఆ కష్టార్జితమైన స్వాతంత్ర్యాన్ని చిరకాలం నిలబెట్టుటకో గల్గినప్పుడే మనం అభినందనీయులం అవుతాము మన తొలిటి బాములన్నిటికీ అంతర్విభేదాలే కారణం అన్నది చరిత్ర ప్రసిద్ధం ఈ విషయాన్ని నిరంతరం స్మరించుకుంటూ, మళ్లీ అట్టి దుస్థితి రాకుండా యిక ఎన్నటికీ రాకుండా ప్రజలు జాగ్రత్తపడాలని నా ప్రార్థన. స్వాతంత్ర్య సంరక్షణే మనకప్పుడు పరమ ప్రధానమైన కర్తవ్యం" అని రాజేంద్రప్రసాద్ హెచ్చరిక చేశారు. గ్రామసీమలో దైన్యాలను తొలగించటం, వ్యాధి అవిద్యలను మాయచేయటం అనే ఈ లక్ష్యాలు మనం యింకా సాధించవలసి వుంది. ఇది మనం తొలగించుకోలేక పోయామంటే, ఇప్పుడు అతి కష్టమ మన దేశ అవుతుందిగాని ఇతరులది కాదు. ఇందుకు కృషి చేయవలసిన బాధ్యత మనలో ప్రతి ఒక్కరిమీదా వుంది మనం అంతా ఐకమత్యంతో కృషి చేసినట్లయితే, ఈసమస్యలన్నీ మనం ఊహిస్తున్నదానికంటే ఎంతో త్వరగా పరిష్కారం అయిపోతాయనడానికి సందేహంలేదు ఇప్పుడు ఎవరికోటవిన్నా, దొంగతనాలు, దొంగవ్యాపారం, లంచగొండితనం అవినీతి వీటిని గూర్చిన మాటలే తరచు వినిపిస్తున్నాయి. ఎవరికి వారు తమలో తాము ఆత్మపరిశీలన చేసుకొని సరిగా ప్రవర్తించివట్లయితే, అప్పుడీ అత్యాచారాలకు ధర్మంలో ఆస్కారమే లేకుండాపోతుంది; ప్రభుత్వాన్ని ఈఅత్యాచారాలు తొలగించమని ప్రాధేయపడటంవల్ల గతి తప్పుతుంది ప్రభుత్వం ఈవిషయంలో ఏమీ చేయలేదనిగానీ, చేయకూడదనిగానీ కాదు బాధ్యత ప్రభుత్వం తనపని తాను నిర్వర్తించాలి, మన కర్తవ్యం మనమూ సరిచేయాలి మన మీదవున్న తప్పు ఇతరులమీద పెట్టకూడదు "అని ఉద్బోధించారు.

నందిగామ తాలూకా కాంగ్రెసు

నందిగామ, సెప్టెంబరు 27 ఈ తాలూకా కాంగ్రెసు కార్యవర్గం వారు, నెల్లూరు 25 వ తేదీన వజాబు చేట ఆర్ కె ఎం. బంగళాలో సమావేశమై నందికొండ ప్రాజెక్టు మహా సభను త్వరలో జగ్గయ్యపేటలో జరుపుటకు నిర్ణయిస్తూ 62 మంది సభ్యులతో ఆహ్వానసంఘంయేర్పాటుచేశారు ఆహ్వానసంఘ సమావేశము 30 వ తేదీన జగ్గయ్యపేట రమాదారీ బంగళాలో జరుగును.

కార్యవర్గ సమావేశానికి 15 మంది సభ్యులున్నూ 25 మంది ప్రత్యేక ఆహ్వానితులున్నూ హాజరైనారు. సమావేశారంభంలో, కృష్ణానదిలో ప్రమాదవశాత్తు మరణించిన ఇంజనీర్ల కుటుంబాలకు, శ్రీ శ్రీ అడవి బాపిరాజుగారి కుటుంబమునకు, జానభూతి తెలుపుతూ తీర్మానం చేశారు. తాలూకా కాంగ్రెసు కార్యాలయంలో. ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెసు కార్యదర్శి కాశాని వెంకటరత్నం పల్నాటి కృష్ణా జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు పేట బావయ్యగారు చిత్రపటములు కొలువుతీరుటకు తీర్మానించారు.

రేడియో

గురువారం, 2 అక్టోబరు

విజయవాడ

ఉ॥ 7 తెలుగున వా॥, 7-15 మద్రాసు (బి) వరె, 7-30 మద్రాసువరె, 8 ఆంగ్లమున వా॥,

మ॥ 1 మద్రాసు (ఎ) వరె, 1-40 హిందీలో వా॥, 1-50 తెలుగున వా॥, గాంధిజీకి జోహార్లు (రి),

సా॥ 5-30 పి సుశీల (గాత్రం), 5-50 కంఠంపాటి అక్కాజీరావు వీణ, 6-10 స్థానిక ప్రకటనలు, వాతావరణం, 6-15 సంగీత శకుంతల, 6-30 గ్రామస్థుల కార్యక్రమం, 7-30 మద్రాసు (బి) వరె, 7-45 చిత్రవాణి(రి) 8 పి సుశీల, 8-30 కంఠంపాటిఅక్కాజీరావు. వీణ, 9 ఆంగ్లమున వా॥, 9-15 గీతావళి. బాలమురళీ కృష్ణ. ఎమ్ అన్నపూర్ణ.

మద్రాసు (ఎ)

ఉ॥ 7 హ్యాగతం, 7-15 తమిళమున వా॥, 7-30 అనసూయా దేవి, వీణా దేవి, 8 ఆంగ్లమున వా॥, 9-30 భారతరిపబ్లిక్ అధ్యక్షుల ప్రసంగం.

మ॥ 12 30 ఎస్ యల్. గానసరస్వతి (గాత్రం), 1 మహిళామండలి, 1-30 గీతమంజరి (రి), 1-40 హిందీలో వా॥, 1-50 గానమంజరి (రి), 2 తమిళమున వా॥, 2-10మద్రాసు (బి) వరె, మద్రాసు (బి)వరె, 4-30 పాశ్చాత్య సంగీతం (రి);

సా॥ 5-30 భజనకీర్తనలు; యస్. నరసింహులు, ఎ పి. కోమల 5-45 గాంధిజీ ప్రార్థన సమయ ఉపన్యాసములు (రి); 6-0 ఆంగ్లమున వార్తలు, 6-10 స్థానిక ప్రకటనలు; వాతావరణం (ఆంగ్లం), 6-15 కె. ఎస్. రాజారత్నం (గాత్రం); 6-

అప్పులు

అతి సులభమైన షరతులమీద అప్పులు యేర్పాటు చేయబడును. మీకు కావలసినది తెలుపుతూ జాబితా యింగ్లీషులో వ్రాయండి. - Noble Bros., Post Box No. 23, Baroda.

అగురు

సుగంధపైన పరిమళము గలది.

శ్రేష్ఠమైన సుగంధ ద్రవ్యములతో తయారు చేయబడి మహోన్నతమైన పరిమళము వెదజల్లు భారతదేశ సుగంధ ద్రవ్యములలో అగరు దాల్చినదిగా గుర్తింపబడినది

బెంగాల్ కెమికల్

కలకత్తా బొంబాయి కాన్పూరు మద్రాసు.

ఎజెంట్లు:

ఎన్. దేశాయిగాండర్ & కో., 41 అందరువీధి మద్రాసు.

ప్రకటన

REGISTERED NO.115353 UNDER TM ACT 1940

పై ట్రేడ్ మార్కు చట్టప్రకారము వేలూరు, K. S. పెరియస్వామి మొదలియార్ కు చెందియున్నది. దీనిని ఎవరు గాని దురుపయోగపరచిన యెడల చట్టప్రకారము చర్యకు బాధ్యులు కాగలరు.

వి ఆర్ వెంకటేశన్,
ట్రేడ్ మార్కు న్యాయవాది,
వేలూరు, యస్. ఏ.

దక్షిణ రైల్వే

విసుకు వివరించిన పనులకు ఒక్కొక్కటికి వేరువేరుగా టెండరు పిలువబడినది. టెండర్లు నిర్ణీత ఫారములలో వుండ వలెను. టెండరు ఫారాలు ఖరీదు క్రింద ఒక్కొక్క పనికి వేరువేరుగా రు/-లు (అయిదు రూపాయలు మాత్రమే) మద్రాసు 8, సెంట్రల్ రోడ్, రీజనల్ అకౌంట్సు ఆఫీసరు కు పంపబడును. ఏ సందర్భములోను టెండరు ఫారము ఖరీదు వాపసు చేయబడదు.

టెండరు ఫారములు 28-10-1952 తేది గురువారం మ॥ 12 గంటలవరకు జారీ చేయబడును.

మద్రాసు 8, సెంట్రల్ రీజియన్, రీజనల్ అకౌంట్సు ఆఫీసరు కు ముందుగా ఒక్కొక్క టెండరుకు రు 1,000/- బయానా సొమ్ము 28-10-1952 తేది గురువారం పని 8 గంటలలోగా చెల్లించవలెను.

టెండరుదార్లు తమ టెండర్లతో రాబడిపన్ను చెల్లుబడి సర్టిఫికెటును ఒరిజినలులో పంపవలెను.

52 సంవత్సరముల అనుభవము గల

రెడ్డి అండ్ కో. (రజిస్టర్డ్)

సర్వమహాదర్శరోగనిపుణులు

కుష్ఠు, బొల్లి, క్యారంటీతో నయము

కేసులు ఉచితము

రెడ్డి అండ్ కో., గూడూరు

(పశ్చిమగోదావరి జిల్లా)

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press No 7, Thambu Cherry Street, Madras.

రాష్ట్రవార్తలు

చిత్తూరు

ఈ పట్టణ ఎంగ్లో వెర్నాక్యులర్ అప్పోసిషేయన్ ప్రథమ వార్షికోత్సవం, యీ నెల 14 వ తేదీన జిల్లాకలెక్టరు అధ్యక్షతన స్థానిక బోర్డు హైస్కూలు ఆవరణలో జరిగింది. శ్రీమతి ఎ. లక్ష్మీకాంతమ్మగారి ప్రార్థనగీతంతో సభ ప్రారంభమైంది. వి. శ్రీనివాసాచారిగారు సభికులకు స్వాగతంచెప్పారు. వి. ఎం. కృష్ణాంగారు వార్షిక నివేదిక చదివారు. అధ్యక్షుడు రామచంద్రగారు, అపోసిషేయన్ వారి కార్యదీక్షను ప్రశంసిస్తూ మాట్లాడారు వై. వి. రావుగారు పినిమూపరిశ్రమను పరించి మాట్లాడారు. అపోసిషేయన్ అధ్వర్యమున ఇరుపదిన్నర ఆటలపోటీలలో గెలుచుకొందినవారికి బహుమతులు పంచిపెట్టబడినవి. "ఓరుగల్లు" అను నాటక ప్రదర్శనానంతరం, శ్రీనివాస గాంధి బందబాలలో కార్యక్రమం ముగిసింది.

కడప

ఈ మధ్యజరిగిన స్థానిక చేనేత వారి సభలో ఎం. ఎల్. ఎ పి కాటంట సుబ్బయ్యగారు చీరలు, ధోవతులు నేత చేసినకు ప్రత్యేకించాలన్న ముఖ్యమంత్రి వాదమును సమర్థిస్తూ ప్రసంగించారు.

కొత్తపేట

కొత్తపేట ప్రాథమికోపాధ్యాయ కన్వెన్షన్ యీ నెల 21 వ తేదీన కొత్తపేట హిందూ ఎయిడెడ్ ప్రాథమిక పాఠశాలలో జిల్లా ఫెడరేషన్ అధ్యక్షులగు గొడవర్తి శ్రీరాములుగారి అధ్యక్షతన జరిగింది. అధ్యక్షులు ప్రాథమికోపాధ్యాయుల యిక్కట్లను గురించి మాట్లాడారు. జిల్లా సంఘ కార్యదర్శి యం. వరసింహంగారు యింతవరకు ఉపాధ్యాయుల పాధక బాధకాల నివృత్తికి జరిగిన ఉద్యమాన్ని సమీక్షించారు. సెంట్రల్ కమిషన్ శిఫారసు చేసిన స్కేళ్ళను అమలు జరపాలని, ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు. నూతనపంచాయితీలనుకు, అద్దంకి శేషరావుగారిని అధ్యక్షులుగను, వేమూరి విశ్వనాథము గారిని కార్యదర్శిగను, మరి ఏడుగురిని కార్యవర్గ సభ్యులుగను ఎన్నుకొన్నారు.

భీమవరం

కామర్స్ గ్రాడ్యుయేట్లు, విద్యార్థి సంఘమువారు అడ్వకేట్ టి జగన్నాథరావుగారి అధ్యక్షతన సమావేశమై, ఎయిడెడ్ సెకండరీ స్కూళ్లలో పనిచేస్తున్న వికాం గ్రాడ్యుయేట్లను, మిగతా గ్రాడ్యుయేట్లతో సమంగా చూడవలెనని, విద్యాశాఖాధికారులను అర్థిస్తూ తీర్మానం చేశారు. హైస్కూళ్లలో పై తరగతులకు బోధించేందుకు, ముందుగా అనుమతి పొందినవే, వికాం గ్రాడ్యుయేట్లను నియమించగూడదని మద్రాసు విద్యాశాఖా డైరెక్టరు ఉత్తర్వులు జారీచేసినట్లు తెలిసినందున ఈ తీర్మానం చేయబడింది. ఈ విషయంలో అధికారులతో ఉత్తరప్రత్యుత్తరాలు పడుపుటకు వి. హెచ్. వెంకటేశ్వరరావు గారిని వినియోగిస్తూ ఆయనను కార్యదర్శిగా ఎన్నుకొన్నారు.

విజయనగరం

పట్టణ పోలిటికుపార్టీ అధ్వర్యాన సెప్టెంబరు 2-వ జరిగిన బహిరంగ సభలో పట్టణ పార్టీ కార్యదర్శి కాంగ్రేసుల సూర్యారావుగారి అకాలమరణానికి సంతాపం వెల్లడిస్తూ తీర్మానించారు.

జగ్గయ్యపేట

పాలా కలిగివున్న పేరానికి రుంజాపామియేలు, లావుడియా, మార్యజాయక్, రాగి పకీరులకు తలా 2 సెలలు, అగర్ల అప్పుడులకు 8 సెలలు స్థానిక సబ్ మేజిస్ట్రేటుగారు శిక్ష విధించారు. జగ్గయ్యపేట బాలబోటి పశ్నాపి, అంథోనీ, గోరంట్ల పుల్లయ్య, కొప్పలి పర్సయ్య, జాగరత్నం అనువారలను పాలా కొస్తుండగా మద్యనిషేధోద్యోగులు అరెస్టు చేసి కేసు పెట్టారు. 85 గాలన్లు పూట, 68 డ్రాముల పాలా స్వాధీనపరచుకొన్నట్లు తెలిసింది.

ఆనందాశ్రమం

పైడూరుకు సమీపమున నున్న ఆనందాశ్రమమునకు సెప్టెంబరు 23 ఉదయం మద్రాసు ప్రభుత్వ కమ్యూనిటి ప్రాజెక్టు డైరెక్టరు శ్రీ టి యస్ రామచంద్రన్ గారు, శ్రీ వరసింహాచారి దేవర పత్యేకాధికారులు యం యల్ సి. గారు వచ్చారు. ఆశ్రమములో జరుగుచున్న వివిధ కార్యక్రమములను పరిశీలించారు వ్యవసాయపు భూములను, భావులను రామచంద్రన్ గారు తనిఖీ చేసిరి.

ఆశ్రమం పరిపాలకర్త వి. వీర బ్రహ్మముగారు ఆశ్రమ కార్యక్రమములను వివరించారు గ్రామాభివృద్ధి ఆఫీసరు శ్రీ ఆర్. వి. నారాయణరాజుగారు గ్రామాభివృద్ధి కార్యక్రమములను వివరించారు.

మాగల్లు

ఈ పోలీసు ప్రాంతి గైతుమాలీ ప్రజాపార్టీ కార్యకర్తల సమావేశం ముళ్ళపూడి రామబాధరావుగారి అధ్యక్షతన జరిగింది చెరుకుపల్లి వెంకయ్యగారు కార్యదర్శిగ, చెరుకూరు కోటేశ్వరరావు, షేక్ మస్తాన్, పాతులూరి తిరుపతిశాస్త్రులుగారు సభ్యులుగా సంఘము నిర్మాణము చేసుకొన్నారు.

రేణిగుంట పంచాయతీ బోర్డు వ్యవహారాలు

స్థానిక స్వపరిపాలన శాఖామంత్రికి విజ్ఞప్తి

తిరుపతి, సెప్టెంబరు 28. మద్రాసు రాష్ట్ర స్థానిక స్వపరిపాలన శాఖామంత్రి యస్. శంకరరెడ్డిగారు, చంద్రగిరి అసిస్టెంటు కలెక్టరు వి.ఆర్. శాస్త్రి చిత్తూరు జిల్లాబోర్డు అధ్యక్షుడు యస్. వి. రెంకటరాయ వాయిదుగార్లతోనూ, తదితర ఉద్యోగులతోనూ కలసి యీనెల 8 రేణిగుంటకు వచ్చారు. చంద్రగిరి తాలూకా కాంగ్రెసు సంఘాధ్యక్షుడు వి. స్వామిరెడ్డిగారు, రేణిగుంట పంచాయితీ బోర్డు అధ్యక్షుడు అన్నాముదైనాయకరుగారు మంత్రిగారికి స్వాగతమిచ్చి పూలమాలలు వేశారు.

పంచాయితీ బోర్డుతరపున అధ్యక్షుడు అన్నాముదైనాయకరుగారు మంత్రిగారికి విజ్ఞాపిత్రం సమర్పిస్తూ, పంచాయితీబోర్డు ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు శ్రీ కాశిరెడ్డిగారి దుష్పరిపాలన, 700/- లకంటే డబ్బు కైంకర్యం చేసినట్లు డిప్యూటీ పంచాయితీ ఆఫీసరుకు తెలియజేయగా ఆయన 27-6-52 తేదీన వచ్చి స్వయంగా విచారించి పంగతి పందర్భాలు యావత్తూ తెలుసుకొని వెళ్లినప్పటికీ, యింతవరకు గట్టిచర్య యేమిన్నీ తీసుకోకపోవడం శోచనీయమని, యిలాంటి నేరాలు జరిగిన పందర్భంలో, ఎగ్జిక్యూటివ్ సిబ్బందిపై వెంటనే తీవ్రమైన క్రిమినల్ చర్య తీసుకోవడం అవసరమని, కోరారు.

పట్టణంలో నీటిఎద్దడి దుర్భరంగా ఉన్నదని, 800 గ్యాలన్లనుపట్టే, టాంకు ప్రజలకు యీ జంక్షన్ ద్వారా వచ్చేపోయే యాత్రికులకు నీరుసరఫరా చేయలేకుండా ఉన్నదని, కొట్టిర్ వేల గ్యాలన్లనుపట్టే మరొకటాంకు కట్టించుటకు అవసరమైన డబ్బు మంజూరు చేయించాలని అర్థించారు.

బజారురోడ్డు, పోస్టుఆఫీసు రోడ్డులో రెంటిపైనా, బస్సుల, బండ్ల రాకపోకల సమ్మర్దం విపరీతంగా ఉన్నందున, యీ రోడ్డును పంచాయితీ బోర్డువారు పోషించలేకుండా ఉన్నారు కాబట్టి, యీ రెండురోడ్డును, హైవేస్ డిపార్టుమెంటుకు ఒప్పగించి పెట్టాలని, కోరారు. రేణిగుంట జంక్షన్‌లో పనూలైన యాత్రికుల పన్ను యావత్తు, పంచాయితీబోర్డుకు యిప్పించేయాలని బోర్డు అర్థిచక్కులు చాలావరకు తీరగలవు కాబట్టి, ఆప్రకారం, యిప్పించేయేందుకు చేయాలని మంత్రిగారిని కోరారు.

పట్టణంలో రేటుకేయర్ల తరపున ఒకవిజ్ఞాపన, చంద్రగిరి తాలూకా కాంగ్రెసు సంఘం తరపున ఒకవిజ్ఞాపన మంత్రిగారికి సమర్పింపబడినవి. పంచాయితీబోర్డు తరపున తమకు సమర్పింపబడిన విజ్ఞాపనకు, మంత్రి శంకరరెడ్డిగారు సమాధానం చెబుతూ ఎగ్జిక్యూటివ్ సిబ్బందిపై ఆరోపణల విషయం పరిశీలించి చేయగలపని చేస్తామని అన్నారు పంచాయితీబోర్డుల ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లపై యిలాగేచాలా ఫిర్యాదులు వస్తుండడం బట్టి, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ల పద్ధతునుంచి, వ్యక్తిగతి జామీను మరో పెద్దమనిషి జామీను కోరుటకు ప్రభుత్వం పంపల్చిస్తున్నదని వెల్లడించారు. ఇలాచేసినట్లయితే, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లు అక్రమాలను చాలావరకు నిరోధించవీలవునని తాము భావిస్తున్నట్లు చెప్పారు.

పంచాయితీబోర్డు అధ్యక్షుడున్నూ, సభ్యులున్నూ, పంచాయితీ పరిపాలనలో, అప్రమత్తులై వ్యవహరించి ఉన్నట్లయితే, యిలాంటి ఫిర్యాదులకు తావుండేదిగాదని మంత్రిగారన్నారు. నీటి సరఫరా అభివృద్ధి విషయమై పంచాయితీబోర్డువారి సూచనలను పరిశీలిస్తామని చెప్పారు యాత్రికుల పన్ను యావత్తు పంచాయితీ బోర్డుకు యిప్పించాలన్న కోరికకు సమాధానం చెబుతూ, యాత్రికులవల్లే తిరుమలలో రేణిగుంట జంక్షన్ అయినంతమాత్రాన అలా కోరడం న్యాయంగాదని, అయినా, యీ విషయం ఆలోచిస్తామని అన్నారు.

పంచాయితీలలో, పన్ను కట్టేవారి తాహతునుబట్టి పన్నుల విధానాన్ని మారుస్తు, చట్టాన్ని సవరించదలచామని యిందులో కొన్ని పన్నులు విధిగా కట్టవలెనని, కొన్ని పన్నులు, యిష్టమైతే కట్టవచ్చు లేకపోతే కూడవచ్చు, పన్నట్లుగా నిర్ణయింపబడునని అన్నారు నేనీటిబిందు అనంతరం మంత్రిగారు తిరుపతి వెళ్ళారు. అక్కడి ఛైర్మన్ వి. రామయ్యశెట్టి, వైస్ ఛైర్మన్ కె. రంగస్వామి అయ్యంగారు స్థానికసంస్థల ప్రాంతీయ ఇన్‌స్పెక్టరు సురిబిరెడ్డి, మున్సిపల్ కమీషనర్ శంకరయ్యగారలు స్వాగతమిచ్చారు.

తిరుపతి నీటిసరఫరా అభివృద్ధి స్కీము త్వరగా పూర్తిచేయించాలని మంత్రిగారికి విజ్ఞప్తి

మద్రాసురాష్ట్ర స్థానిక స్వపరిపాలనా మంత్రి యస్ శంకరరెడ్డిగారు మున్సిపాలిటీవారు పట్టణ నీటిసరఫరా అభివృద్ధికొరకు, నిర్మించవలసిన హెడ్ వర్క్సును, స్వర్ణముఖి కల్యాణి పదుల సంగమంవద్ద త్రవ్వబడుతున్న బావిని తనిఖీచేశారు మున్సిపల్ చైర్మన్ సి. ఎస్. రామయ్యగారు, కమీషనర్ ఎ గణేశయ్యగారు ప్రస్తుతం లక్షగ్యాలన్ల నీరుమాత్రమే సప్లయి చేయగలుగుతున్నామని, యీ స్కీములో చేర్చబడిన మరొకటి త్రవ్వితవ్వకం కూడా త్వరలోపూర్తి చేయుటకు ఉత్తర్వు చేయించాలని, విన్నవించారు. ఈ విషయం ఆలోచించి, యింకోబావి త్రవ్వకంత్వరగా పూర్తిచేయాలని ఉత్తర్వు చేస్తామని మంత్రిగారు హామీయిచ్చారు. చంద్రగిరి అసిస్టెంటు కలెక్టరు వి. ఆర్. శాస్త్రి స్థానికసంస్థల ప్రాంతీయ ఇన్‌స్పెక్టరు సురిబిరెడ్డిగారలు మంత్రిగారి వెంట వెళ్ళారు. అక్కడినుండి తిరిగి వచ్చిన తరువాత, మంత్రి శంకరరెడ్డిగారు, పేష్కార్ కె రామస్వామి రెడ్డిగారిని వెంటబెట్టుకుని దేవస్థానం వారు నిర్వహిస్తున్న అనాథశరణాలయం, భిక్షుక సంరక్షణగృహాలు, శ్రీ వేంకటేశ్వరకళాశాల చూచారు. అనమ్మట తిరుమలకువెళ్ళారు.

తిరుపతి వేంకటేశ్వరుని గరుడోత్సవం

బదుగురు మద్రాసు మంత్రుల హాజరు

వేంకటేశ్వరస్వామి గరుడోత్సవం మొన్న 26 వ తేదీ రాత్రి వైభవోపేతముగా జరుపబడింది. అశేషయాత్రజనముతోపాటు, మద్రాసు మంత్రులు-అర్థిక మంత్రి సి. సుబ్రమణ్యం, న్యాయశాఖా మంత్రి కె పి. కుట్టి కృష్ణన్నాయరు, విద్య నిషేధశాఖా మంత్రి పలనిస్వామిగౌండర్ హిందూ దేవాదాయ, ధర్మదాయశాఖామంత్రి కె వెంకటస్వామినాయుడు, గ్రామీణధరణశాఖా మంత్రి వి. పట్టాభి రామారావుగారలు ధర్మకర్తలబోర్డు అధ్యక్షుడు వి. యస్. త్యాగరాజ మొదలియార్, దక్షిణాత్రిశా యాత్రికుడు జి వి శాయుడుగారలు ఉత్సవాలలో పాల్గొన్నారు. శిబ్ది విస్తరణ యేర్పాట్లు, శోభాయమానముగా విద్యుద్దీపాలంకరణ చేయబడినవి ఎం. ఎస్ సుబ్బులక్ష్మి పాట కచ్చేరీ చేసినది. తిరుపతి పోలీసు డిప్యూటీ సూపరింటెండెంటు, దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు సి అన్నారావు ఉత్సవ కార్యక్రమం ప్రశాంతంగా జరుగులకు చక్కని యేర్పాట్లుచేశారు మామూలుగా ఏటా మద్రాసునుంచి వచ్చే గొడుగుల ఉత్సవం ఈ యేడుగూడా పశాలంలో వచ్చినది. ఈ గొడుగులన్నీ వేంకటేశ్వరస్వామికి సమర్పింపబడినవి మంత్రులందరూ, 26 వ తేదీన మద్రాసుకు తిరిగి వెళ్ళారు. (స్వ వి.)

తిరుపతిలో 13 ఏండ్ల బాలిక దుర్మరణం

తిరుపతి, సెప్టెంబరు 27: గురువారంనాడు ఈ పట్టణం బజారువీధి నివాసురాలు అయిన 13 ఏండ్ల బాలిక వంటచేస్తుండగా చీరకు నిప్పంటు కొన్నందున ఒక్కరాత్రి స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో చెర్చిన తరువాత మరణించినది. (స్వ వి.)

కమ్మపల్లెపై పోలీసుల దాడి

14 గురి అరెస్టు; 402 డ్రాముల ఊట స్వాధీనం

(స్వకీయ విలేఖరి)

చిత్తూరు, సెప్టెంబరు 27: ఈ పట్టణ సర్కిల్ ఇన్‌స్పెక్టరు ఎం వెంకటరత్నంగారు, కాలూకా సబ్ ఇన్‌స్పెక్టరు రామస్వామిఅయ్యర్, పూతలపట్టు సబ్ ఇన్‌స్పెక్టరు అబ్దుల్ గనీ సాహెబ్‌గార్లను మరికొందరు కానిస్టేబిళ్ళను వెంటబెట్టుకొని వి. యిక్కడికి 8 మైళ్ళదూరములోఉన్న కమ్మపల్లె అను గ్రామంలో కొందరి యిండ్లపై దాడి చేశారు. బజీలు ఎక్కించదానికి సిద్ధంగాఉంచి 402 డ్రాముల సారాను 290 డ్రాముల ఊటను స్వాధీనపరచుకొని 4 గురు ఆడవాళ్ళను 10 మంది మగవాళ్లను అరెస్టు చేశారు. ఇంతవరకూ యీ తాలూకాలో యిలాంటి కేసులు 18 రిజిస్టరు అయినట్లు పోలీసువారు చెప్పారు. (స్వ వి.)

గౌరిదేవిపేట ఆలబాక పోలీసు స్టేషన్లు

అక్టోబరు 1 వ తేదీన ఎత్తివేత

భీమవరం, సెప్టెం 28: గౌరిదేవపేటలు, ఆలబాక గ్రామంలో, కొంతకాలంక్రితం శాశ్వతంగా యేర్పాటుచేసి పడుపుతున్న పోలీసుస్టేషన్లను అక్టోబరు 1 వ తేదీ నుండీ ఎత్తివేస్తారని, ఉత్తరకేంద్ర డిప్యూటీపోలీసు డిప్యూటీ ఇన్‌స్పెక్టరు జనరల్ ఆప్రకారం ఉత్తర్వులు జారీచేశారని, అధికారవర్గాలలో విచారించగా తెలియవచ్చినది. ఈరెండు స్టేషన్లను యింకా ఉంచడం వృధా డబ్బుదండుగ అని ప్రభుత్వం అభిప్రాయపడ్డట్లు తెలుస్తున్నది గౌరిదేవపేట యిక్కడికి 15 మైళ్లలోనూ, ఆలబాక 45 మైళ్లలోను ఉన్నవి.

శ్రీ యోగీశ్వర యాజ్ఞవల్క్య మహర్షి జయంతి

శ్రీ మహర్షి జయంత్యుత్సవం విల్లుపురం తాలూకా స్వర్గాపురం గ్రామములో మహర్షి మందిరమున అక్టోబరు 29, 30 తేదీలలో బుధ, గురువారములలో జరుపబడును ఆ పందర్భమున విద్వాంసులచే పాట కచేరీలు, భజన పంకీర్తనలు, వేదపారాయణలు, ఉపన్యాసములు పంతర్వణలు జరుగును

'బాపిరాజు అజంతా దివ్యజ్యోతిప్రతిరూపం'

కుందూరి ఈశ్వరదత్తు ప్రభృతుల జోహార్లు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 29. అడివి బాపిరాజుగారి మరణవార్త విన్న మందూరి ఈశ్వరదత్తుగారు ఈ విధంగా తమ సంతాపం వెల్లడించారు. జీవితంలో మూపవుడు అనేక విభ్రాంతులు అనుభవించవలసి వస్తుంది. బాపిరాజు ఇక మనకు లేడు అనుకోవడంకూడా కష్టంగానే విషయం ఆయన భారతజాతి పునరుత్థాన శకంలో అవతరించిన మహాపురుషుడు. అజంతా దివ్యజ్యోతి ప్రతిరూపం. చిత్రలేఖనంలోనూ, కవితలోనూ, ఆజ్యోతి వెలుగులకు రూపమిచ్చి మనకు చూపు ప్రయత్నించాడు. కవులు మనకు గొప్ప చిత్రకారుడని అభినందించారు చిత్రకారులు గొప్పకవి అని ప్రశంసించారు నిజానికి ఆయన కవి, చిత్రకారుడునూ అన్నిటిని మించి పరమహృదయుడు ఆనందమయుడు. అనేక సుందర మనూలను స్పర్శించి ఆనందని పకు డైవి యాత్రధంలో విహరించాడు. అటువంటి వ్యక్తికరవైపప్పటికీ మనకు దూర దూరాంతర పర్వతశాఖలో ఆయన మధురవాక్కు వినిపించినట్లు, దూర దూరాంతర ఝరినినాదాలలో ఆయన హృదయ మాధుర్యం ప్రతిధ్వనించినట్లు అనిపిస్తుంది.

'కళామూర్తి'

హైదరాబాదు, ఆంధ్ర పారస్వత పరిషత్తు తరుపున దేవులపల్లి రామానుజరావు, పులిజాల హనుమంతరావుగార్లు ఇల్లా వ్రాశారు:

తెలంగాణాంధ్రులతో కలిసి మెలిసి యున్న కవులలో అడివి బాపిరాజుగారు ముఖ్యులు. కళామూర్తి, ఆనందమయుడు, అజాతశత్రువు అన బాపిరాజుగారికి అకాయాస మరణము కలుగుట మహాజము. వారి ఆత్మ ఆనంద భాసితమనియే విశ్వాసము. అందుకు మాప్రార్థనలు.

'తీరని లోటు'

విజయనగర కళాశాలాధ్యక్షులు ప్రిన్సిపాలు ఆర్వెడి రాజుగారిల్లా వ్రాశారు అందరూ కవులను అధ్యయనిస్తే కవితే బాపిరాజుగారిని వరించాయి. ఒక వ్యక్తిలో ఇన్ని కళలయందు ప్రావీణ్యాధిక్యములు ప్రస్ఫుటం కావడం ఆయనకు వింతే కాలు సర్వ వ్యక్తిత్వాన్ని ప్రకటించింది. ఈనాడు చిత్రకారులు యావన్మందికి పిత్రృవియోగంగా భావిస్తాను. కళాలోకంలో ఆయన పోవడంవల్ల కలిగిన లోటుతీరనట్టిది.

'పరిశోధకుడు'

తెలంగాణా రచయితల సంఘాధ్యక్షుడు దాశరథి ఇల్లా వ్రాశారు: బాపిరాజుగారు తెలంగాణా సాహితీ పదులకు అత్యంత ప్రియమైన మిత్రుడు వారు 'సూజాస్' సంపాదకులుగా కవిగా పనిలా కాలుడుగా, శిల్పిగా చేసిన సేవను తెలంగాణా ఎవరూ మరువజాలరు. తెలంగాణా మేనిసైడ తెలుగు నేలగా తిచ్చారి త్రిశిల్పి పంప్రదాయాన్ని ఆకళించుకొని చాటి చెప్పిన పరిశోధకుడాయన. వారికి హృదయపూర్వక శ్రద్ధాంజలి.

'అరుదైన వ్యక్తి'

తెనాలి ఆంధ్ర శిల్పకళా పరిషత్కార్యదర్శి కొందూరు వీరరాఘవాచార్యులుగారు ఇల్లా వ్రాశారు: బాపిరాజుగారు అటు చిత్రలేఖనాన్ని, ఇటు సంగీతాన్ని, ఒకవైపు నాట్యకళనీ, మరొకవైపు నవలా నిర్మాణశక్తిని సంతరించుకొన్న మహనీయుడు. ఇన్నిశక్తులు ఒక వ్యక్తిలో కూడు కోవడం కలిం ద్రుని తర్వాత వీరిలోనే కనపడుతుంది. ఏదేశంలో సైనా ఇల్లాంటి వ్యక్తులు అరుదే.

ఆంధ్రదేశ దౌర్భాగ్యం

శ్రీ నాగార్జున విజ్ఞానసమితి తరుపున సురం మల్లయ్యగారి రిల్లా వ్రాశారు. బాపిరాజుగారు అర్థిక చిక్కులతో సైనా, న్యాయవాది అయినూడ కళాభిరుచివల్ల అవృత్తిచే పట్టలేదు. ఆంధ్రదేశమున చిత్రకళకున్న నిరాదరణను గురించి జాతీయవారిలో వారొకరు దేశము స్వతంత్రమైన తర్వాత గూడ దేశము వారిని తిరస్కరించి పుపయోగించుకోలేకపోవుట ఆంధ్రదేశ దౌర్భాగ్యమనక తప్పదు.

'బాపిరాజు కళాపీఠం నెలకొల్పాలి'

గుంటూరు, సెప్టెంబరు 26. కళాతపస్వి, నవ్యాంధ్ర సాహిత్య స్రష్ట అడివి బాపిరాజుగారి జీవితాశయ సాఫల్యానికై బాపిరాజు కళాపీఠమును నెలకొల్పాలని ఆంధ్ర ప్రజలను, ప్రభుత్వాన్ని అర్థిస్తూ సాహితీ సమితి ప్రత్యేక సమావేశంలో తీర్మానించారు పిల్లలమర్రి వెంకటహనుమంతరావుగారి ఇంట్లో జరిగిన ఈ సమావేశానికి బాలిలాల పోమయాలాలు గారు అధ్యక్షత వహించారు శోరి వరసింహశాస్త్రి, హనుమంతరావు, వారణాసి రామమూర్తి, దారా రామనాథశాస్త్రిగార్లు ప్రసంగించారు.

గుంటూరు హిందూ కళాశాల అధ్యాపకాధ్యాయులు, న్యాయవాదిసంఘం, భీమవరం కామర్స్ గ్రాడ్యుయేట్స్ అండ్ స్టూడెంట్సు అసోసియేషన్, బందర్ పౌరులు పథిలు జరిపి సంతాప తీర్మానాలు చేశారు

తెనాలి టెలిఫోన్ ఎక్స్ఛేంజికి కలుపుతూ, పొన్నూరు పోస్టు ఆఫీసులో సెప్టెంబరు 28 వ తేదీన ట్రంకు టెలిఫోన్ పబ్లిక్ కాల్ ఆఫీసుయేర్పాటు చేయబడింది.

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు సభ్యత్వం

విజయవాడ, సెప్టెంబరు 25. ఆంధ్రదేశంలో 8,10,126 మంది ప్రాథమిక సభ్యులుగాను, 18078 మంది యాక్టివ్ సభ్యులుగాను కాంగ్రెసులో చేరినట్లు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కార్యదర్శి కాకాని వెంకటరత్నంగారు తెలుపుతున్నారు. జిల్లాలవారీగా ప్రాథమిక, యాక్టివ్ సభ్యుల సంఖ్యావివరాలు:

(కోటాలో): (ప్రా) 16000(యా) 450. విశాఖపట్నం: (ప్రా) 19168 (యా) 900 తూర్పుగోదావరి (ప్రా) 32500 (యా) 1700. పశ్చిమగోదావరి (ప్రా) 40010 (యా) 1762. తూర్పు కృష్ణా. (ప్రా) 15784 (యా) 1075. పశ్చిమకృష్ణా: (ప్రా) 32156 (యా) 1825. గుంటూరు: (ప్రా) 72892 (యా) 2060. నెల్లూరు. (ప్రా) 20000 (యా) 400. ఆంధ్ర మద్రాసు (ప్రా) 5075 (యా) 275. చిత్తూరు. (ప్రా) 12500 (యా) 600. కడప: (ప్రా) 16872 (యా) 1170 కర్నూలు (ప్రా) 9119 (యా) 488. అనంతపూర్ (ప్రా) 8500 (యా) 528. ఆంధ్రబళ్ళారి. (ప్రా) 9500 (యా) 400.

అనకాపల్లికి విద్యామంత్రి రాక

అనకాపల్లి, సెప్టెంబరు 27: మద్రాసు రాష్ట్ర విద్యామంత్రి డా॥ ఎం వి. కృష్ణారావుగారు, విశాఖపట్నం, తోడవరములమీదుగా యీ నెల 20వ తేదీ రాత్రి యిక్కడికి వచ్చారు. కన్యకాపరమేశ్వరీ ఆలయంలో పధిజరిపి పట్టణ వర్తకసంఘంవారు కొలగాడ్డ సంఘంవారు సమ్మానపత్రాలు సమర్పించారు 21 వ తేదీ ఉదయం పురపాలక సంఘంవారు పౌరులతరిపున మంత్రిగారికి సమ్మానపత్రం సమర్పించారు. సమ్మానపత్రానికి మంత్రిగారు సమాధానం చెబుతూ వర్తకసంఘంవారు యిస్తామన్న లక్ష వదుపేల రూ. బుధవలాలుకట్టడానికి వినియోగించక అడబ్బును అదాయం వచ్చే ఏ కార్యాలకైనా వినియోగించాలని, అందుపేవచ్చే అదాయాన్ని విద్యాభివృద్ధికి వినియోగించాలని సలహా యిచ్చారు. మున్సిపాలిటీ డబ్బు ప్రాథమిక విద్యాభివృద్ధికి వినియోగించ వచ్చునని చెప్పారు. వర్తకసంఘంవారు కాలేజవిమిత్తం కొనియివ్వదలచిన బిల్లాస్థలమును చూచారు. కారగ్రంథాలయమును, ప్రసూతి వైద్యాలయమును గూడా మంత్రిగారు సందర్శించారు. స్వ. వి.

కడపలో దొంగతనం

7 వేల రూపాల ఆస్తి అపహరణ

కడప, సెప్టెంబరు 26: స్థానిక వ్యాయవాది యస్ వాగరాజశర్మగారి యింట్లో మొన్న రాత్రి దొంగలుపడి 7 వేల రూపాల విలువగల ఆస్తి దోచుకొని పోయారు. కేసు రిజిష్టరు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ఆత్మహత్య

కాళహస్తి, సెప్టెంబరు 26. పుట్టా లీలావతిమ్మ అను 16 ఏండ్ల బాలిక, యీ 21 వ తేదీన దీరకు విష్పంటు కొని మరణించినది. తను ప్రేమించి వివాహమాడుటకు వీలు కాదందున, స్వయముగా విష్పంటించుకొని ఆత్మహత్య చేసుకొన్నట్లు వదంతిగా నున్నది. (స్వ వి.)

బస్సురవాణా జాతీయకరణం 5 ఏళ్లవరకూ ఉండదు

రాష్ట్ర రవాణామంత్రి ప్రకటన

ఉదకమండలం, సెప్టెంబర్ 26.- "రాష్ట్రంలోని బస్సు యజమానులు రవాణా జాతీయకరణవిషయమై భయపడక్కరలేదు. రహదారులపరకూ జాతీయకరణకార్యక్రమాన్ని మద్రాసు నగరానికిమాత్రమే పరిమితిపరిచి ఉంచటానికి నిశ్చయించబడ్డది" అని రాష్ట్ర రవాణా మంత్రి డా॥ యం కృష్ణారావుగారు నేడు నీలగిరి బస్సు యజమానుల సంఘంలో ప్రకటించారు.

గుంటూరుజిల్లా ఉపాధ్యాయ పండిత సమావేశం

కేవేంద్రపాడు, సెప్టెంబరు 26: గుంటూరు మండల ఉపాధ్యాయ పండిట్ పరిషత్ సాధారణ సమావేశము, యీ నెల 20 వ తేదీన తెనాలి సంస్కృతి కళాశాలలో జంపాల వెంకట నృసింహముచౌదరిగారి అధ్యక్షతన జరిగినది. ఆగస్టు 9 వ తేదీన గుంటూరు సమావేశంలో దీర్ఘచర్చిత ఉపసంఘం యింతవరకు జరిపిన కృషిని అభినందించారు సంఘాభివృద్ధికి కావలసినవిషయములను, వైజ్ఞానిక విషయములనుగురించి చర్చలు జరిపి. యీ సంఘమును విశాఖపట్నముగా చేయుటకు, యీ దినవారితో ఒక ఉపసంఘమును యేర్పాటుచేశారు. ఉప్పల లక్ష్మీనార